

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
బుధవారం | 01 నవంబర్ 2023 | www.navatelangana.com



శిక్షణ అత్యంత ముఖ్యం

2లో...



ముంగిలో చిరుత సంచారం

2లో...



సిపాయిల సేవలు వెలకట్టలేనివి

2లో...

జోరుగా ప్రచారం

- ఊర్లు చుట్టేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- అదే జోరును కొనసాగిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు
- ఖరారుకాని బీజేపీ అభ్యర్థులు.. ప్రచారంలో వెనుకంజ
- బహిరంగ సభలు, సమావేశాలు, బుజ్జగింపులు, చేరికలు
- 3 నుంచి నామినేషన్లకు సర్వం సిద్ధం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాజకీయాలు రోడు రోజుకు వేడెక్కుతున్నాయి. హెూరా హెూరి ప్రచారంతో దూసుకుపోతున్నారు. పోటీ పోటీగా సభలు, సమావేశాలు పెట్టి బల ప్రదర్శనకు దిగుతున్నారు. చేరికలతో బలాలు పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అలవిగాని హామీలిస్తూ ప్రజల్ని ఆకర్షించచూస్తున్నారు. నియోజకవర్గంలో కాస్త ప్రజల్లో పలుకుబడి ఉన్న నాయకుల్ని తమ వైపు తిప్పుకుంటున్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్తలకూ ఓ రేటు కట్టి బేరసారాలు జరుపుతున్నారు. చేసిన అభివృద్ధి గురించి అధికార పార్టీ అభ్యర్థులు ప్రచారం చేస్తుండగా జరగని అభివృద్ధి గురించి విపక్ష పార్టీల అభ్యర్థులు విమర్శలు చేస్తున్నారు. ఈ నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుండడంతో నామినేషన్లు వేసేందుకు ముహుర్తాలు ఖరారు చేసుకుంటున్నారు. ఇప్పటికే భారీ బహిరంగ సభలు పెట్టిన అభ్యర్థులు నామినేషన్ కార్యక్రమం కూడా బలప్రదర్శన చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే ఖరారైన బీఆర్ఎస్ అభ్యర్థులు ఓటర్లను కలిసేందుకు ఊర్లను చుట్టేస్తున్నారు. బీఫాం

2లో...

దళితుల సంక్షేమానికి గండి కొడుతున్న బీజేపీ ప్రభుత్వం

- రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమం
- పేదలకు భూములు, ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి
- డిసెంబర్ 4న చలో ఢిల్లీ
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

2లో...



రైతాంగ హామీల అమలేది?



తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్

నవ తెలంగాణ కొమురవెల్లి

సీఎం కేసీఆర్ 2018లో ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతాంగానికి చెప్పినవన్నీ చేయలేదని, వ్యవసాయరంగంలో సంక్షోభం కారణంగా రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయని, దీంతో రాష్ట్రానికి ఆదాయం పెరగక రైతుల జీవన పరిస్థితి మెరుగు పడడం

2లో...

ద్విసభ్య నియోజకవర్గం

- కాంగ్రెస్ కంచుకోటగా సంగారెడ్డి
- ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన పి.రామచంద్రారెడ్డి
- అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యతలు
- నాలుగుసార్లు స్వతంత్రుల విజయం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి తొలి నాళ్లలో ద్విసభ్య నియోజకవర్గంగా ఉండేదది. సంగారెడ్డి జిల్లా కేంద్రంగా 1957లో తొలిసారిగా అసెంబ్లీ నియోజకవర్గం ఆవిర్భావించింది. ద్విసభ్య నియోజకవర్గం జనరల్ రిజర్వ్ స్థానాల నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. జనరల్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థి కృష్ణమూర్తి గెలుపొందారు. రిజర్వ్‌డ్ స్థానం నుంచి షెడ్యూల్ కాస్ట్ ఫెడరేషన్ తరపున అనంతయ్య విజయం సాధించారు. 1967లో జరిగిన మూడో శాసనసభ ఎన్నికల నాటికి సంగారెడ్డి తిరిగి ఏకసభ్య నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. 2009లో పునర్విభజన అనంతరం సంగారెడ్డి నియోజకవర్గం పరిధి తగ్గింది. ప్రస్తుతం నియోజకవర్గం పరిధిలో సంగారెడ్డి మున్సిపాలిటీ, సంగారెడ్డి మండలం, సదాశివపేట మున్సిపాలిటీ, సదాశిపేట మండలం, కంది, కొండాపూర్ మండలాలు ఉన్నాయి. సంగారెడ్డి నియోజకవర్గం

2లో...

మీకు తెలుసా!

రామాయంపేట సెగ్మెంట్‌లోని శంకరంపేట(ఆర్) మండలాన్ని మెదక్ సెగ్మెంట్‌లో చేర్చారు. పునర్విభ జనకు పూర్వం మెదక్ మండలంలోని 23 గ్రామాలు మెదక్ సెగ్మెంట్‌లో, 13 గ్రామాలు రామాయంపేట సెగ్మెంట్‌లో, రామాయంపేట మండలంలోని 8 గ్రామాలు మెదక్ సెగ్మెంట్‌లో మిగిలిన మండలం రామాయంపేట సెగ్మెంట్‌లోనే కొనసాగింది. అనంతరం ఆ రెండు మండలాలు మెదక్ సెగ్మెంట్‌లో చేరాయి.

ఎన్నికల నియమావళికి తూట్లు

బీఆర్ఎస్ ప్రచారానికి బీఎల్ఓలు ?

నవతెలంగాణ - రామాయంపేట

ఎన్నికల్లో గెలవడానికి బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల నియమావళికి విరుద్ధంగా అడ్డదారుల్లో ఓట్లు దండుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల నిర్వహణ కోసం నియమించిన బూత్ లెవల్ ఆఫీసర్లను (బీఎల్ఓ) యథేచ్ఛగా టీఆర్ఎస్ ప్రచారానికి వాడుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని రామాయంపేట పట్టణంలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఎన్నికల నిర్వహణ కోసం మెప్మా రిసోర్స్ పర్సన్ లను, అంగన్వాడీ టీచర్లను ఎన్నికల కమిషన్ నియమించింది. గత కొంతకాలంగా వీరు ప్రతి వార్డులో తిరుగుతూ ఓటర్ల నమోదు వంటి విధులు నిర్వహించారు. మెప్మా రిసోర్స్ పర్సన్ లు మహిళల డ్వాక్రా గ్రూపుల నిర్వహణ వీరి ప్రధాన విధి నిర్వహణ కాగా, బిఎల్వోలుగా నియమించబడ్డ ఆర్పీలను ఉపయోగించుకొని మహిళల ఓట్లు దండుకోవడానికి పూనుకున్నట్టు తెలుస్తుంది. రెండు రోజుల క్రితం ఓ ప్రజా ప్రతినిధి ఇంట్లో బిఎల్వోలుగా నియమించబడ్డ ఆర్పి లతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లుగా తెలుస్తుంది. మంగళవారం ఒక బి ఎల్ ఓ (ఆర్పి) పావలా వడ్డీ బ్యాంక్ అకౌంట్ లో పడ్డాయని, ఈ విషయమై సమావేశం ఉంటుందని మహిళలను పట్టణంలోని స్వర్ణకార సంఘం భవనంలో సమావేశం ఏర్పాటు చేయగా ఓ ప్రజా ప్రతినిధి సమావేశానికి హాజరై బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం చేసినట్లుగా తెలుస్తుంది. ఎన్నికల కమిషన్ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సిపాయిల సేవలు వెలకట్టలేనివి

నవతెలంగాణ - మెదక్

తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సరిహద్దుల్లో పని చేస్తున్న సిపాయిల సేవలు వెలకట్టలేనివని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం జాతీయ సమైక్యతా దినోత్సవంగా సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జాతీయ సమైక్యత, సమగ్రతలను కాపాడుతూ, దేశ రక్షణ కోసం తమ కుటుంబాలకు దూరంగా సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సిపాయిల త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో పద్మశ్రీ, ఏవో యునస్, బలరాం, వివిధ కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ అత్యంత ముఖ్యం

నవ తెలంగాణ - సిద్దిపేట

పోలింగ్ రోజు సజావుగా ఎన్నికలు నిర్వహించాలంటే అత్యంత ముఖ్యమైనది శిక్షణ అని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్, నియోజకవర్గం వారిగా ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులకు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించారు.కార్యక్రమంలో సిద్దిపేట ఆర్వో రమేష్ బాబు, ఎఆర్వోలు దిలీప్ కుమార్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఎల్గోయి, ముంగిలో చిరుత సంచారం

నవతెలంగాణ-ఝరాసంగం, న్యాల్కల్

ఝరాసంగం మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో, న్యాల్కల్ మండలంలోని ముంగి గ్రామ శివారులో చిరుత పలి సంచారం కలకలం రేపింది. ఈ విషయమై సోమవారం రాత్రి ఆయా గ్రామాల ప్రజలు, రైతులు పోలీసులకు, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దాంతో సంగారెడ్డి జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీధర్ రావు, సిబ్బంది కలిసి ఎల్గోయిలో చిరుత సంచరించిన ప్రాంతాన్ని పరిశీలించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రైతులు, గ్రామస్తులు తీసిన వీడియోల ఆధారంగా చిరుత ఎటువైపు ప్రయాణించి ఉంటుందని రైతులతో మాట్లాడారు.ఆ వీడియో చూసిన తర్వాత చిరుత సంచరించింది నిజమే అని గుర్తించారు. కాబట్టి ఇక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు ఒంటరిగా పొలాలకు వెళ్లకూడదని సూచించారు. ఆయన వెంట జహీరాబాద్ అటవీ శాఖ అధికారి రాధిక రెడ్డి, సిబ్బంది ఉన్నారు. అలాగే ముంగి శివారులోని ఘటనా స్థలాన్ని అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ రాధిక రెడ్డి పరిశీలించారు. చిరుత పులి ఆనవాళ్లు సేకరించారు. ఇక్కడి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని.. ఒంటరిగా పొలాలకు వెళ్లొద్దని సూచించారు.

రేషన్‌లో ప్లాస్టిక్ బియ్యం

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలోని ఓ రేషన్ డీలర్ వద్ద తీసుకున్న బియ్యంలో కొన్ని 'ప్లాస్టిక్ బియ్యం' గింజలు వచ్చాయంటూ స్థానికులు ఆరోపించారు. రేషన్ దుకాణం నుంచి ఇంటికి తీసుకెళ్లి.. వంట కోసమని బియ్యాన్ని చూడగా అందులో కొన్ని ప్లాస్టిక్ బియ్యం గింజలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం సప్లయి చేసే బియ్యంలో కూడా ఇలాంటి కల్తీ జరిగితే ఎలా అని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

జోరుగా ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్న తర్వాత ప్రచారంలో స్పీడ్ పెంచారు. హుస్నాబాద్‌లో సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభతో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మరుసటి రోజే సిద్దిపేటలో జరిగిన సీఎం సభకు భారీగా జనం వచ్చారు. గత నెల 30న నారాయణఖేడ్‌లోనూ సీఎం సభ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ పెరుగుతోంది. పటాన్‌చెరు, సంగారెడ్డి, అందోల్, నారాయణఖేడ్, జహీరాబాద్, మెదక్, సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థులు, పార్టీ ప్రజాప్రతినిధులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఊర్లల్లో తిరుగుతూ ప్రజల్ని ఓట్లేయమని అడుగుతున్నారు. చేసిన అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాల్ని ఏకరువుపెడుతున్నారు. కొన్ని చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజల నుంచి చుక్కెదురవుతుంది. అందోల్, మెదక్ నియోజకవర్గాల్లో కొన్ని గ్రామాలకు అభ్యర్థులు వెళ్లినప్పుడు దళిత బంధు ఇవ్వలేదని పలువురు నిరసన వ్యక్తం చేశారు. నార్సింగ్ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ప్రచారం సందర్భంగా బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య కొట్లాట చోటు చేసుకుంది. మెదక్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి దౌల్తాబాద్ మండలంలో ప్రచారం చేస్తుండగా సూరంపల్లిలో రాజు అనే వ్యక్తి కత్తితో దాడి చేసిన సంఘటన సంచలనంలేపింది. ప్రభాకర్‌రెడ్డి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దాడిపై రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు వ్యక్తం చేసింది. దుబ్బాక బంద్ నిర్వహించారు. ఈ నెల 3న గూడెం మహిపాల్‌రెడ్డి నామినేషన్ వేయనున్నారు. నారాయణఖేడ్‌లో భూపాల్‌రెడ్డి నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్నారు.

పోటీ పోటీగా కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం

సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని 11 నియోజకవర్గాలకు గాను 9 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారయ్యారు. వీరంతా కూడా బీఆర్ఎస్ అభ్యర్థులతో పోటీ పడుతూ ఊరూరా తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. నారాయణఖేడ్, పటాన్‌చెరు లాంటి కీలక నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఖరారు కాలేదు. కాంగ్రెస్ సైతం భారీ బహిరంగ సభలు నిర్వహించింది. సంగారెడ్డి, మెదక్‌లో విజయభేరీ సభలకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జునఖర్గే హాజరయ్యారు. భారీ జనసమీకరణ చేయడంతో సభలు సక్సెస్ అయ్యాయి. నర్సాపూర్ అభ్యర్థి ప్రకటనపై ముగ్గురు ఆశావాహులు అలకబూనడంతో అక్కడ జరగాల్సిన ఖర్గే సభ వాయిదా పడింది. అందోల్, జహీరాబాద్, మెదక్, దుబ్బాక, గజ్వేల్‌లో అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సంగారెడ్డి, నర్సాపూర్, సిద్దిపేట, హుస్నాబాద్‌లో ఇంకా ఇంటింటి ప్రచారం షురూ చేయలేదు.

ఖరారు కాని బీజేపీ అభ్యర్థులు

బీజేపీ కేవలం దుబ్బాక, పటాన్‌చెరు, నర్సాపూర్, గజ్వేల్ నియోజకవర్గాల్లోనే అభ్యర్థుల్ని ప్రకటించింది. ఇంకా 7 నియోజవర్గాల్లో అభ్యర్థుల్ని ఖరారు చేయలేదు. మూడో జాబితా రేపోమాపో వచ్చే అవకాశముంది. గజ్వేల్‌లో ఈటెల రాజేందర్ పోటీ చేస్తున్నారు. ఆయన ఇప్పటికే నియోజకవర్గంలో పర్యటిస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. సభలు పెడుతున్నారు. కేసీఆర్‌ను ఓడిస్తానంటూ సవాల్ విసురుతున్న ఆయనకు నియోజకవర్గంలో బీజేపీ బలమైన పార్టీగా లేకపోవడం పెద్ద మైనస్‌గా కనిపిస్తుంది. ఇక దుబ్బాకలో సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గతంలో ఇచ్చిన హామీలేవి అమలు చేయలేదన్న విమర్శను ఆయన ఎదుర్కొంకతప్పట్లేదు.

చేరికలకు ప్రాధాన్యత ఇస్తున్న పార్టీలు

ఎన్నికల వేళ అసంతృప్తులను బుజ్జగించడంతో పాటు ఇతర పార్టీల అసమ్మతి నేతల్ని చేర్చుకుంటున్నారు. పటాన్‌చెరు నుంచి బీఆర్ఎస్ టికెట్ ఆశించి భంగపడ్డ నీలం మధును కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఆయన ఢిల్లీలో మకాం వేసి టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. సంగారెడ్డిలో పలువురు బీఆర్ఎస్ వాళ్లు ఖర్గే సభలో కాంగ్రెస్‌లో చేరారు. బీజేపీ నుంచి సంగారెడ్డి టికెట్ ఆశించిన శివరాజ్ పాటిల్ సీఎం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్, బీజేపీ నుంచి పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ నుంచి గజ్వేల్ నియోజకవర్గంలో కొందరు ఈటెల సమక్షంలో చేరారు. అలాగే బుజ్జగింపులపై దృష్టి సారించారు. సంగారెడ్డిలో పట్నం మాణిక్యం, ముకీంను బీఆర్ఎస్‌లో ఉండేట్లు హరీశ్‌రావు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. కాంగ్రెస్‌లోనూ నర్సాపూర్‌లో ఆవుల రాజిరెడ్డికి టికెట్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ గాలి అనిల్, అంజనేయగౌడ్, మరో నాయకుడు రెబల్‌గా పోటీ చేస్తామని ప్రకటించారు. హుస్నాబాద్‌లోనూ మాజీ ఎమ్మెల్యే శ్రావణ్‌రెడ్డి పొన్నం ప్రభాకర్‌కు టికెట్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నారు. పటాన్‌చెరులో నీలం మధుకు టికెట్ ఇస్తే కాట శ్రీనివాస్ గౌడ్, నారాయణఖేడ్‌లో సంజీవరెడ్డికి టికెట్ ఇస్తే సురేష్ షెట్కర్ పార్టీలో ఉంటారా ఉండరా అనేది కూడా కాంగ్రెస్‌కు సమస్యగా ఉండనుంది.

తొలినాళ్లలో ద్విసభ్య నియోజకవర్గం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలుస్తోంది. నాలుగుసార్లు స్వతంత్రులు గెలిచిన చరిత్ర. ఐదుసార్లు పి.రామచంద్రారెడ్డి విజయం సాధించి అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. ఈ నియోజకవర్గంలో 14సార్లు ఎన్నికలు జరిగాయి. సంగారెడ్డి నియోజకవర్గంలో విద్య, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి చెందుతోంది. మాజీర పరీవాహక ప్రాంతం సంగారెడ్డి పరిసరాలలో ఉంది. ఎద్దు మైలారం ఆయుధ కర్మాగారం, బ్రీవరేజ్, పరిశ్రమలు వేలాదిమందికి ఉపాధి కల్పిస్తోంది. ఐఐటీ హైదరాబాద్, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఉన్నాయి. గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, ప్రైవేట్ మెడికల్ కాలేజ్, ఐటిఐ, తార డిగ్రీ పీజీ కాలేజ్, మహిళ డిగ్రీ కాలేజ్ ఉన్నాయి. 1957లో సంగారెడ్డి నియోజకవర్గ ఏర్పడింది. మొట్టమొదటి ఎమ్మెల్యేగా కృష్ణమాచారి ఇండిపెండెంట్‌గా గెలుపొందారు. 1962లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి పి.రామచంద్రారెడ్డి గెలుపొందారు. 1967లో స్వతంత్ర అభ్యర్థిగా నరసింహారెడ్డి గెలుపొందారు. 19 72లో పి.రామచంద్రారెడ్డి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. 1978 లో నరసింహారెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. 1983, 1985,1989, వరుసగా మూడుసార్లు పి.రామచంద్రారెడ్డి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున గెలుపొందారు.1994లో కే.సదాశివరెడ్డి తెలుగుదేశం పార్టీ తరపున గెలుపొందారు. 1999లో కే సత్యనారాయణ బీజేపీ తరపున గెలుపొందారు. 2004లో తెలంగాణ రాష్ట్ర సమితి తరపున తూర్పు జయప్రకాష్ రెడ్డి గెలుపొందారు. 2009లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున తిరిగి తూర్పు జయప్రకాష్ రెడ్డి (జగ్గారెడ్డి)గెలుపొందారు. 2014లో చింతా ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర సమితి తరపున విజయం సాధించారు. 2018లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున తూర్పు జయప్రకాష్ రెడ్డి గెలుపొందారు.

ఓటర్ల సంఖ్య

సంగారెడ్డి నియోజకవర్గంలో మొత్తం 238336 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 118365 మంది, మహిళలు 120037 మంది, ట్రాంజెండర్ 34 మంది ఉన్నారు.

దళితుల సంక్షేమానికి గండి కొడుతున్న బీజేపీ ప్రభుత్వం

నవతెలంగాణ - మెదక్

దళిత సంక్షేమానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గండి కొడుతోందని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ విమర్శించారు. మంగళవారం మెదక్‌లోని కేవల్ కిషన్ భవన్ లో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, డిబిఎఫ్ ఆధ్వర్యంలో 'దళిత్ సమ్మిట్' సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా హాజరైన అతిమేల మాణిక్, శంకర్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా దళిత గిరిజన మహిళల సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాస్వామ్య హక్కులు హరించబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో ఉన్న లౌకిక తత్వం ప్రజాస్వామ్యం అనే ముఖ్యమైన వాటిని తొలగించాలన్నారు. రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని ముందుకు తీసుకువస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగం స్థానంలో ప్రైవేటు రంగంలో ప్రోత్సహిస్తూ దేశ సంపదనంతా కొద్ది మంది వ్యక్తులకు అప్పనంగా అప్పగిస్తున్నారని విమర్శించారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, రూ. 600 కూలీ ఇవ్వాలని, విద్య వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలిస్తున్న రాష్ట్రాల్లోని అధికంగా దళితులు మహిళల పై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణలో ప్రతి దళిత కుటుంబానికి 125 గజాల స్థలం ఇవ్వాలని ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూ సమస్యను పరిష్కరించాలని కౌలు రైతులందరికీ హక్కులు కల్పించాలన్నారు. డిసెంబర్ 4న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సంగమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.మల్లేశం, జిల్లా అధ్యక్షులు దేవయ్య, డీబీఫ్ జిల్లా కార్యదర్శి సంజీవ్, జైబీమ్ జిల్లా అధ్యక్షులు రాజు, లాల్ద నర్సింలు, ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు బాలరాజు, స్వామి, సంజీవ్, బీఎస్పీ నాయకులు సురేష్, రిటైర్ టీచర్ రామస్వామి, మలమహనాడు రాష్ట్ర నాయకులు సంజీవ్, బుడగ జంగం జిల్లా నాయకులు మల్లేశం డీబీఫ్ జిల్లా నాయకులు విద్యాసాగర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ హామీలు అమలేది?

(మొదటి పేజీ తరువాయి)

లేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. మంగళవారం కోమురవెల్లి మండలం మర్రిముచ్చాల గ్రామంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లారపు తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగింది. వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్ చిత్రపటానికి పులమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం శోభన్ మాట్లాడుతూ 2023 నవంబర్ 30న తెలంగాణ రాష్ట్ర శాసన సభకు జరగబోవు ఎన్నికలకు తిరిగి పాలక బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రకటించిందన్నారు. ప్రస్తుత పాలక ప్రభుత్వం రైతుబంధును ఎకరాకు రూ. 15000లు ప్రకటించి మొదటి సంవత్సరం రూ.11,000లు, ఆ తరువాత ఏటా రూ.500లు పెంచుతామని చెప్పారన్నారు. ప్రస్తుతం పాసు పుస్తకాలు లేని లక్షల మంది రైతులకు రైతుబంధు రావడం లేదన్నారు. పోడు రైతులకు ప్రభుత్వం చెప్పిన మాటకు, తర్వాత అమలుకు పొంతన లేదని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఇంకా చాలా మందికి పట్టాలు దక్కలేదని చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం రైతులను మోసం చేసింది. నాలుగేళ్లుగా రుణమాఫీ అవుతుందని లోన్లు కట్టకపోవడంతో వడ్డీభారం పెరిగిపోయింది. వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరించి మాఫీ చేయాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ మహిళా సంఘాలు, ఐకెపి ఉద్యోగులకు అప్పగిస్తామని చెప్పిన హామీ నెరవేరలేదు. అందరికీ పాసు పుస్తకాలు ఇవ్వడానికి గల ఆటంకాలను తొలగించలేదు. ధరణిలో 20 లోపాలను గుర్తించిన క్యాబినేట్ కమిటీ సూచనలను సరి చేయడానికి ఎలాంటి ప్రయత్నం లేదన్నారు. రెవెన్యూ కోర్టులను రద్దు చేయడం ద్వారా భూ వివాదాలు ఉన్న ప్రతి రైతు అధిక వ్యయాలకు ఓర్చి సివిల్ కోర్టులకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా ఆసైన్డ్ భూములకు అమ్ముకునే స్వేచ్ఛ కల్పిస్తామని చెప్పారు. అదే సందర్భంలో ప్రస్తుతం ల్యాండ్ పూలింగ్ ద్వారా ఆసైన్డ్ భూములను ఉచితంగా తీసుకొని, భూ యాజమానికి 400 గజాలు మాత్రమే ఇచ్చి మిగతా భూమిని ప్రభుత్వం లాక్కుంటున్నదన్నారు. ప్రస్తుతం అమలవుతున్న ధాన్యం అమ్మకం విధానాన్ని కొనసాగిస్తామని మరల హామీ ఇచ్చారు. ఏటా మిల్లర్లు, ధాన్యం కొనుగోలు సంస్థలు, మార్కెట్ కమిటీలు కుమ్మకై రూ.500 కోట్ల కుంభకోణం సాగించి రైతులను దీవాళ తీయిస్తున్నారని తెలిపారు. . వ్యవసాయ పరిశోధనలకు, యూనివర్సిటీలకు తగినన్ని బడ్జెట్ కేటాయింపులు చేయాలన్నారు. కోల్డ్ స్టోరేజీలు, గోదాములు మండల స్థాయిలో నిర్మించాలనీ. రాష్ట్ర అవసరాల మేరకు కావాల్సిన పంటలకు వ్యవసాయ శాఖ ఏటా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలన్నారు. ప్రతి మూడు గ్రామాలకు వ్యవసాయ అధికారిని నియమించాలనీ అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అముదాల మల్లారెడ్డి, నక్కల యాదవరెడ్డి, కనక చారి, సహాయ కార్యదర్శులు తిప్పరపు శ్రీనివాస్, బద్దిపడగ కృష్ణారెడ్డి, సభ్యుల బెజాడి మల్లారెడ్డి, ఎడ్ల రాజవర్ధన్ రెడ్డి, నర్సిరెడ్డి, మోకు దేవేందర్ రెడ్డి, తడకపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా చేసిన సీఎం కేసీఆర్

- మెదక్ జిల్లా బీజేపీ ఎన్నికల ఇంచార్జి ఈశ్వర్ సింగ్ ఠాగూర్

నవతెలంగాణ నర్సాపూర్

తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పుల కుప్పలుగా తయారు చేశారని మెదక్ జిల్లా బిజెపి ఎన్నికల ఇన్చార్జి ఈశ్వర్ సింగ్ ఠాగూర్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్ లో ఏర్పాటుచేసిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబ పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయాలన్నారు. అనంతరం బిజెపి పార్టీ అభ్యర్థి ఎర్రగొల్ల మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ బీసీ బిడ్డనైన తనను ఈ ఎన్నికల్లో సమష్టిగా పనిచేసే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకులు రాజయ్య యాదవ్, కౌన్సిలర్లు రాజేందర్, సంఘసాని సురేష్ , యాదగిరి, బుచ్చేష్ యాదవ్, లతా రమేష్ యాదవ్, బాల్రెడ్డి, నాయకులు బాలరాజ్, గుండం శంకర్, పట్టణ అధ్యక్షుడు అంజనేయులు గౌడ్, ప్రేమ్ కుమార్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చిన్న రమేష్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఆధార్ అప్డేట్ నిరంతర ప్రక్రియ

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

ఆధార్ అప్డేట్స్ కోసం గడువు లేదని మీసేవా కేంద్రాల జిల్లా మేనేజర్ శశికాంత్ తెలిపారు. మంగళవారం పెద్దశంకరంపేటలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అని ఆధార్ సెంటర్లలో 20 నుండి 40 వరకు మాత్రమే ఆధార్ అప్డేట్స్ అవుతున్నాయన్నారు. సర్వర్ సమస్య, వేలిముద్రలు, ఐరిస్ తొందరగా రాకపోవడం వల్ల ఎక్కువగా అప్డేట్ కావడం లేదన్నారు. ఆధార్ అప్డేట్ నిరంతర ప్రక్రియ అని దీనికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ఎంతో మంది ఆధార్ అప్డేట్ కోసం ఆధార్ సెంటర్ ల వద్దకు వచ్చి ఇబ్బందులు వడుతున్నారని, సమయం ఉన్నప్పుడు ఎప్పుడైనా ఆధార్ అప్డేట్ చేసుకోవచ్చన్నారు.

ఆడపిల్లలను రక్షించడం మన బాధ్యత

- జిల్లా జెండర్ స్పెషలిస్ట్ నాగమణి

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో మెదక్ మిషన్ శక్తి మహిళా సాధికారత కేంద్రం నుండి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా జెండర్ స్పెషలిస్ట్ నాగమణి బాలికలను చదివిద్దాం, బాలికలను రక్షిద్దాం అంగన్వాడీ కార్యకర్తలకు మంగళవారం వివరించారు. మహిళలపై బాలికలపై జరిగే అత్యాచారాల గురించి, హింసల గురించి, గృహహింస వరకట్న వేధింపులు అక్రమ రవాణా బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు గురించి, బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాం లో ఆడపిల్లలను చదివిద్దాం ఆడపిల్లలను రక్షిద్దాం బాలికలకు మహిళలకు అత్యవసర సమయంలో ఆల్ హెల్ప్ లైన్స్ 181, 1098, 100, ఈ టోల్ ఫ్రీ నెంబర్స్ ఉపయోగించుకోవాలని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైసర్, టీచర్స్ పాల్గొన్నారు.

ఆటోను ఢీకొట్టిన కారు: వ్యక్తి మృతి

నవతెలంగాణ-టేక్మాల్



ముందు వెళ్తున్న ఆటోను వెనుక నుండి కారు బలంగా ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న టేక్మాల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, ముప్పారం గ్రామానికి చెందిన, బోరంచ మొగులయ్య (54) అక్కడికక్కడే మృతి చెందాడు. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు మెరుగైన చికిత్స అందిస్తున్నారు విషయం తెలుసుకున్న ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జోగిపేట ప్రభుత్వాసుపత్రిని , సందర్శించి క్షతగాత్రుల వివరాలను అడిగి తెలుసుకుని వైద్యులను మెరుగైన చిరుతను అందించాలని కోరారు. ఎమ్మెల్సీ ఫారూక్యూషన్ ఉన్నారు.

మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నిరసనలు

నవతెలంగాణ-నార్సింగి

మెదక్ ఎంపీ దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడికి నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు నార్సింగి మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నాయకులు మండల వ్యాప్తంగా ర్యాలీ గా బయలుదేరి మండల లోని అన్ని గ్రామాలలోని పాఠశాలలు, వ్యాపార సముదాయాలను మూసి వేయించారు. ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని, ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని దేవాలయాలలో, చర్చిలలో, మసీదు లలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి సబిత రవీందర్, జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, వైస్ ఎంపిపి సుజాత శంకర్, అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సత్యనారాయణ, ఆకుల సుజాత గౌడ్, మాజీ వైస్ ఎంపిపి మల్లేష్ గౌడ్, రైతు బంధు మండల అధ్యక్షుడు లింగా రెడ్డి, మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, తాండా పార్టీ అధ్యక్షుడు బాషా నాయక్, వార్డు సభ్యులు ఫరీద్, జీవన్ పాల్గొన్నారు.

ఇంటింటికి తిరిగుతూ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నస్కల్ నందగోకుల్ నగరం బచ్చు రాజు పల్లి, శౌకత్ పల్లి, తిప్పనగుల్ల గ్రామాలలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. గ్రామాలలో ఎమ్మెల్యేకు ప్రజలు జన నీరాజనంతో డప్పు చప్పుల మధ్య గిరిజన మహిళల నృత్య ప్రదర్శనలతో మహిళలు గ్రామ యువకులు ఘన స్వాగతం పలికారు. నస్కల్ గ్రామంలో ఇల్లు కోల్పోయిన బాధిత మహిళలు ఎమ్మెల్యేకు మొరపెట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె నస్కల్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు వెడల్పు లో భాగంగా ఇల్లు గోల్పోతున్న బాధితులకు ఇల్లు కట్టిస్తామన్నారు. ఇంటి స్థలం లేని ఎడల ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు 24 గంటల కరెంటు అందిస్తుంటే కాంగ్రెస్ నాయకులు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు అందించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి, రైతుబంధు నిలిపివేయాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారన్నారు. 11 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ రైతులకు 24 గంటల కరెంటు ను రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి పథకాలు ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలారా ఇకనైనా గమనించండి కాంగ్రెస్ పార్టీ కల్లిబొల్లి మాటలకు నమ్మిమోసపోవద్దని. బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే రైతుబంధు 16,000, 3000 ఉన్న పెన్షన్ 5000 కు పెంచుతామన్నారు.గృహిణి మహిళలకు 1200 ఉన్న సిలిండర్ ను 400 రూపాయలకే అందిస్తామన్నారు. కర్ణాటకలో పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ పాలన నచ్చక కర్నాటక ప్రజలు తెలంగాణ వైపుకె చూస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో హైట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఎన్నికలను ప్రశాంతమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ప్రచారం చేసుకోవాలని శాంతియుతంగా ఎన్నికలు జరుపుకోవాలని నాయకులకు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలోమండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,మండల అధ్యక్షుడు పరిపాటి సుధాకర్ రెడ్డి,సొసైటీ చైర్మన్లుఅందే కొండల్ రెడ్డి, బాపురెడ్డి మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ సంపత్ రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాజ చంద్రం, వైస్ చైర్మన్ సులోచన వెంకటస్వామి గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి బి ఆర్ ఎస్ వి రంజిత్ గౌడ్, సర్పంచులు కవిత, బాల్ నర్సవ్వ, అనూష, గేమ్సింగ్, చంద్రవర్ధిని, నరసవ్వ, మండల కో ఆప్షన్ గౌస్, మాజీ జెడ్పిటిసి విజయలక్ష్మి, అనిత, బిఆర్ఎస్ నిజాంపేట అధ్యక్షులునాగరాజు, మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు, అబ్దుల్ అజీజ్, లింగం గౌడ్, , సంగుస్వామి, మహేష్, ముస్తఫా, ఆకుల మహేష్, సంతోష్ కుమార్ గౌడ్, ఎల్లం యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఊసరవెల్లి రాజకీయం మానుకోవాలి

- యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి
- మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం
- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు భరత్ గౌడ్

నవతెలంగాణ-మెదక్




ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ రాజకీయం చేస్తున్న మహేందర్ రెడ్డిని మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుండి సస్పెండ్ చేయాలని యూత్ కాంగ్రెస్ మెదక్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు భరత్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మెదక్ పట్టణంలోని సాయిబాలాజీ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి డిసిసి అధ్యక్షుడు కంటరెడ్డి తిరుపతిరెడ్డితో పాటు కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ పార్టీలోకి మారినట్లు ఆరోపించారు. కాంగ్రెస్ లో తన పదవికి రాజీనామా చేయకుండా మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తున్న మహేందర్ రెడ్డిని అధిష్టానం వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం మేరకు తాము కట్టుబడి ఉన్నామని, మెదక్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న మైనంపల్లి రోహిత్ కు సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. అయితే మైనంపల్లి రోహిత్ పాత కాంగ్రెస్ నేతలకు ప్రాముఖ్యత ఇస్తూ, కొత్త వారిని కలుపుకుంటూ వెళ్ళాలని, యూత్ కాంగ్రెస్ కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో అన్ని గ్రామాల్లోని యువత, కాంగ్రెస్ నేతలు ఏకమై నదుల్లాగ పారి, సముద్రంలాగా ఉప్పొంగి కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మెదక్ గద్ద మీద ఈసారి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అనుదీప్, విక్కి, కృష్ణ, రాజు, సంజీవ్, కిషోర్, నాగేందర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నిద్రపోతున్న నిఘా నేత్రాలు

- పైతరలో పనిచేయని సీసీ కెమెరాలు
- నిర్వహణ లోపం.. ఏడాదిగా పనిచేయని వైనం
- పెరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

నవతెలంగాణ- కొల్చారం





ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసుల పెట్టు.. తమ కళ్ల ఎదుట చీమ చిటుక్కుమన్నా పసికట్టే శక్తి వాటి సొంతం.. వాటి కంటి చూపులోంచి ఏ ఒక్క నేరస్థుడు తప్పించుకోలేడు.. పోలీసులు పెట్రోలింగ్ చేయకపోయినా అవి మాత్రం నిరంతరం పెట్రోలింగ్ చేస్తూనే ఉంటాయి.. అలాంటి సీసీ కెమెరాల నిర్వహణపై అధికారులు, పోలీసులు శ్రద్ధ వహించక పోవడంతో నిందితులు పోలీసులకు ఆలస్యంగా చిక్కుతున్నారు. వివరాల్లోకి వెళితే.. కొల్చారం మండలంలోని పైతర గ్రామంలో గత నాలుగు సంవత్సరాల క్రితం దాతల సహాయంతో 12 సీసీ కెమెరాలను పంచాయతీ పాలకవర్గం ఏర్పాటు చేసింది. అయితే గత కొంత కాలంగా నిర్వాహణ లోపంతో అవి పనిచేయడం లేదు. దీంతో గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాలు, హత్యలకు తావిస్తోందని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. అతితక్కువ కాలం లోనే గ్రామంలో డబ్బు కోసం ఇద్దరి దంపతులను దారుణంగా హత్యలు చేసిన ఉలికిపాటు నుంచి గ్రామస్తులు ఇప్పటి వరకు తేరుకోలేదు. ఇద్దరిని దారుణంగా హత్య చేసిన నేరస్తులను అప్పట్లో జిల్లా పోలీసు యంత్రాంగం పట్టుకోవడానికి తీవ్ర అవస్థలు పడిన విషయం తెలిసిందే.. నాడు సీసీ కెమెరాలు పనిచేసి ఉంటే నేరస్తులను పట్టుకోవడంలో ఆలస్యం జరిగేది కాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గ్రామంలో ప్రజలకు ఉండాల్సిన కనీస భద్రతా చర్యలు లేవన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. గస్తీ కూడా నామమాత్రంగా లేదన్న విమర్శలున్నాయి. ఇలా వివిధ అంశాలలో నిఘా కొరవడంతో ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని చెప్పుకోవచ్చు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, పోలీసు యంత్రాంగం చొరవ తీసుకుని సీసీ కెమెరాల కు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బీజేవైఎం నాయకుడి కూతురిని పరామర్శించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ కూతురు అనారోగ్యంతో దవాకాణలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న నిజాంపేట మండల జెడ్పిటిసి పంజా విజయకుమార్ చిన్నారి పాపను పరామర్శించారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు పోచయ్య, బిజేవైఎం ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, బూతు అధ్యక్షులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



నవతెలంగాణ-చేగుంట

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని మంగళవారం మండల కేంద్రమైన చేగుంటలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో చేగుంట ప్రధాన ఉపాధ్యాయురాలు నీరజ, తపస్ మండల అధ్యక్షుడు రావుల వెంకటేష్, రాజ శ్వర్, సుధాకర్ రెడ్డి,రాథోడ్,రఘుపతి, ఈశ్వరయ్య, శారద, లలిత, రాధా, సరస్వతి, శ్రుతి, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఐక్యతా దినోత్సవం

నవతెలంగాణ -పాపన్నపేట

దేశం గర్వించదగ్గ నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పాపన్నపేట ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భట్టు నాగరాజు పేర్కొన్నారు, ఆయన అడుగుజాడల్లో మనమంతా నడవాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు మంగళవారం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఐక్యత దినోత్సవం నిర్వహించారు ఇందులో భాగంగా టుకే రన్ ,ఐక్యత ప్రతిజ్ఞ నిర్వహించారు, ఈ సందర్భంగా దేశ ఐక్యత కోసం మనమంతా పాటుపడదామంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాంశాల సీనియర్ ఉపాధ్యాయులు జంగం వీరేశం, సుభాష్ ,శోభా రాణి, ఎంఆర్పి సత్యనారాయణ రెడ్డి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ

నవతెలంగాణ-నంగునూరు: జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా నంగునూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులచే జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు జి.రామస్వామి, ఉపాధ్యాయులు రవీంద్ర రెడ్డి, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మద్దూరు: మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన వజ్జల్ల రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్ మంగళవారం పరామర్శించి మృతుని కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

కొత్తప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం దారుణం



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన హత్యాయత్నం చేయడం దారుణమని దుబ్బాక నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ జీవన్ రాజు మండిపడ్డారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై హత్య రాజకీయాలు తగదన్నారు. మంగళవారం వారు సూరంపల్లి గ్రామానికి విచ్చేసి హత్యాయత్నం జరిగిన చోట అంజయ్య నివాసానికి వచ్చి వారితో మాట్లాడడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం పాస్టర్లు, జనరల్ సెక్రెటరీ సత్యం, మండలాల అధ్యక్షులు పౌలు దినాకర్ రాజు ధానియాల్,తో పాటు పలు చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.

బాబు విడుదలపై గజ్వేల్‌లో సంబరాలు

నవతెలంగాణ- గజ్వేల్

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు 52 రోజులు జైలు జీవితం అనుభవించి మంగళవారం విడుదల సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ఎన్టీఆర్ అభిమానులు సంబరాలు నిర్వహించుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహం వద్దకు ఎన్టీఆర్ అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా న్యాయమే గెలిచిందన్నారు. ఉమ్మడి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పరిచిన హైటెక్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును జైల్లో పెట్టి కక్ష సాధింపు చర్యలు పాల్పడినట్లు ఎన్టీఆర్ అభిమానులు మండిపడ్డారు.

మాజీ సీఎం చంద్రబాబుకు బెయిల్‌పై హర్షం

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్మెంట్ కేసులో మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు వరయోగుల శ్రీనివాస్, బొల్లి హనుమంతు, బత్తుల శంకర్,ఎండీ నసుర్, రాజు, నార్లపురం శంకర్, వెంకటేష్, ఎండీ హసన్, రమణారెడ్డి, శంకర్, ఆంజనేయులు, షారుఖ్, రవీందర్, సంజీవ్, సాయిలు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు టీకాలు తప్పనిసరి

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ సన్న జీవాలలో కాలానుగుణంగా సోకే వ్యాధుల నివారణకు టీకాలు వేయించుకుని రైతులు ఆర్థికంగా లబ్ధి పొందాలని మండల పశు వైద్యాధికారిణి శ్వేత మంగళవారం అన్నారు. మండల పరిధి లింగారెడ్డిపల్లిలో పుర్రు వ్యాధి(పి పి ఆర్) నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. లింగారెడ్డిపల్లిలో 1410 గొర్రెలకు 370 మేకలకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్, ఓఎస్ హరిప్రసాద్, రైతులు బక్కయ్య, అయోధ్య పరమేశ్వర్, ఐలయ్య, రాజయ్య , అంజయ్య ఉన్నారు.

అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గజ్వేల్

ఎంపీ ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆకాంక్షించారు మంగళవారం గజ్వేల్ పట్టణంలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, స్థానిక కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ పాలక వర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పేరు మీద అర్చన చేయించారు. త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్, బి ఆర్ ఎస్ నాయకులు, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్, కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

అసంతృప్తిలో ఉప సర్పంచులు

- బీఆర్ఎస్‌లో తగిన గుర్తింపు లేదని అవేదన
- ఓ వ్యవసాయ క్షేత్రంలో రహస్య సమావేశం

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ ఉప సర్పంచ్‌లు అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తుంది. మంగళవారం ఉప సర్పంచులు ఓ వ్యవసాయ క్షేత్రంలో రహస్య సమావేశం నిర్వహించినట్లు ఉప సర్పంచులు తెలిపారు. ఐదేళ్ల పాటు ఉప సర్పంచులకు సరైన సముచితస్థానం కల్పించలేదన్నారు. అభివృద్ధి పనుల శిలా ఫలకలపై కనీసం పేరు కూడా రాయలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ పెద్దలు కూడా పట్టించుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్నా పార్టీ నాయకులు కనీసం పలకరించకపోవడం, కార్యక్రమాలు తెలపకపోవడం పట్ల ఉప సర్పంచులు నిరుత్సాహంలో ఉన్నట్లు తెలిపారు. భవిష్యత్తు కార్యచరణపై చర్చించుకున్నారు. పార్టీ మారాలని ఎక్కువ మంది ప్రతిపాదించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉందామా? లేక ముకుమ్మడిగా పదవులకు రాజీనామా చేసి ఇతర పార్టీలో కి వెళ్దామా? అనే ఆలోచనలో మర్కుక్ మండల బీఆర్ఎస్ ఉప సర్పంచులు ఉన్నట్టు సమాచారం. కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు గుర్రాల స్వామి, ఉపాధ్యక్షులు జగదీష్ సింగ్, ఈటమైన కనకయ్య, అంతని మహేష్, కానమైన రాజు, అప్పర్, పుట్ట మాహేష్, మహేందర్, డేగల నర్సింలు, జిలకర రాజు తదితరులున్నారు.



తెలంగాణలో ప్రతి గడపకు కేసీఆర్ సంక్షేమ పథకాలు

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణలో ప్రతి గడపకు కేసీఆర్ సంక్షేమ పథకాలు అందినట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి సంబంధించి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంత్రి హరీశ్‌రావు ఆదేశానుసారం బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించామన్నారు. దేశంలోనే తెలంగాణ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.



ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల వైపు తీసుకెళ్లడానికి విస్తృతమైన ప్రచారం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో రైతుబందు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, మాజీ కో ఆప్షన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో బీఆర్ఎస్ విఫలం

నవతెలంగాణ-తొగుట

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమాయిందని మాజీ ఎంపీపీ గంట రేణుకా రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని



ఎల్లారెడ్డి పేట గ్రామా నికి చెందిన మాజీ ఎంపిపి ఘంట రేణుక రవీంద ర్,మాజీ సర్పంచ్ బుర్ర అనిత నర్సింలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని దుబ్బా క నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీని వాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రజాలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లో బీఆర్ఎస్ పార్టీ,కేసీఆర్ ప్రభుత్వం విఫలమైం దని ఆరోపించారు .కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలతో బడుగు బలహీనవర్గాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షుడు గొల్ల రాము లు,బీటిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు హుస్సేన్,ఎండి కాజా, చాన్,దేవునూరు రామయ్య చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, సేవాదళ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎన్న భూపాల్ రెడ్డి,భూస నిరంజన్ రెడ్డి,చెరుకు విజయ రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లా గెలుపు కోసమే కార్యకర్తలు పనిచేయాలి

నవతెలంగాణ-మద్దూరు

జనగామ గడ్డపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పని చేయాలని జనగామ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాదాల సంపత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని కూటిగల్, కొండాపూర్, తోర్నాల, దూల్మిట్ట, బెక్కల్, గ్రామాలలో బూత్ కమిటీలను వేశారు. కార్యక్రమంలో మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి,మండల సొసైటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కర్ర అరుణ,సర్పంచుల ఫోరం అధ్యక్షులు వరలక్ష్మి సాగర్,



సర్పంచులు దుబ్బుడు వేణుగోపాల్ రెడ్డి, దోమ బాలామణి బాలకృష్ణ, ధరావత్ శివలాల్ నాయక్, రేణుక శ్రీనివాస్,తాళ్లపల్లి రాజమ్మ, గ్రామ మాజీ జెడ్పిటిసిలు పేరం బిక్షపతి, నాచగోని పద్మ వెంకట్ గౌడ్, మాజీ సొసైటీ అధ్యక్షులు బండి చంద్రయ్య, మాజీ సర్పంచులు రచ్చ లక్ష్మయ్య పాల్గొన్నారు

సర్పంచ్, ఎంపీటీసీల వాహనం తనిఖీ



నవతెలంగాణ-తొగుట


ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న వాహనం తనిఖీ చేశారని సర్పంచ్ బొడ్డు నర్సింలు, ఎంపీటీసీ కంకణాల నర్సింలు తెలిపారు. మంగళ వారం దుబ్బాక ఎన్నికల ప్రచారంలో వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో వెంకట్రావు పేట చెక్ పోస్టు వద్ద తమ వాహనాన్ని అధికారులు తనిఖీ చేశారని తెలిపారు. కార్యక్రమంలో తోగుట సోష ల్ మీడియా కన్వీనర్ గౌరని నర్సింలు,తోగుట మండల్ నాయకుడు ముచ్చర్ల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

క్యాష్ తీసుకో.. కండువామార్చుకో

- అప్పుడే డబ్బులు కుమ్మరిస్తున్న పార్టీలు

నవతెలంగాణ-గజ్వేల్

క్యాష్ తీసుకో కండువా మార్చుకో అన్నట్లుగా గజ్వేల్ నియోజకవర్గంలో ఈ విషయంలో కాషాయ పార్టీ ముందుందనే చెప్పాలి. ఆ తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకత్వం కూడా అదే దారిలో నడుస్తోంది. ఉదయం ఒక పార్టీ, మధ్యాహ్నం మరో పార్టీ రాత్రి ఇంకో పార్టీ కండువాలు మార్చుకున్నందుకు డబ్బు సంచులు లక్షల కొద్ది కుమ్మరిస్తున్నారు. అధికార పార్టీని ఇరుకున పెట్టేందుకు బీజేపీ, కాంగ్రెస్ రంగంలోకి దిగి తామేం తక్కువ కాదని వాళ్లు కూడా పార్టీ కండువాలు మారుస్తున్నారు. ఇయ్యాల ఈ పార్టీలో ఉంటే రేపు ఏ పార్టీ, ఎల్లుండి ఏ పార్టీలో ఉంటామో తెలియదని డబ్బులు ఇస్తున్నారు. కండువాలు మార్చుకుంటున్న వాళ్ల కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిల్ సభ్యులు చెప్పుకొస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గ రాజకీయాలు వేడెక్కినట్లు చెప్పాలి. ప్రధాన పార్టీల్లో ప్రచార హోరుతోపాటు చేరికల జోరు మొదలైంది. బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల అసంతృప్తిని కాంగ్రెస్ బిజెపి క్యాష్ చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో గోడ దూకుడు ఊపందుకుంది. ఇతర పార్టీలు వేగంగా పావులు కదుపు తున్నాయి. బీఆర్ఎస్ నుంచి సీఎం కేసీఆర్ ముచ్చ టగా మూడోసారి పోటీ చేస్తుండగా. ఈ సారి తమ పార్టీ అధినేతకు లక్షకుపైగా మెజార్టీని అందించడా నికి పార్టీ శ్రేణులు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ సైతం వివిధ కార్యక్రమాలతో బిజీగా ఉంది. బీజేపీ కాషాయ పార్టీ నాయకులు ప్రచారం ప్రారంభించారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానాన్ని ఎమ్మెల్సీ డా. యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డిలకు అందజేస్తున్నారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గంలోని పార్టీ కార్య కర్తలతో మేడ్చల్ జిల్లా అంతాయిపల్లిలోని ఎస్ఎస్ ఆర్ కన్వెన్షన్లో సమావేశం నిర్వహించిన తర్వాత గార్డెన్స్ ఆ పార్టీలో జోష్ కనిపిస్తోంది. ఈ క్రమంలోనే కేసీ ఆర్ మద్దతుగా నియోజకవర్గంలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన సంఘాలు, వ్యాపార సం ఘాలు, స్వచ్ఛంద సంస్థల ఏకగ్రీవ తీర్మానాలు ఊపందుకున్నాయి. మంత్రి హరీశ్ రావు పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(టీ ఎస్ఎఫ్డీసీ) చైర్మన్ వంటేరు ప్రతాప్రెడ్డి నియోజక వర్గంలో ఈ ప్రక్రియను వేగంగా ముందుకు నడిపి స్తున్నారు.. మరోవైపు కేసీఆర్ ప్రాతినిథ్యం తర్వాత వచ్చిన మార్పు ప్రజల్లోకి తీసుకుపోతున్నారు. నియోజ కవర్గంలోని గజ్వేల్, వ౦౦ల౦గ౦, వర్గల్,



జగదేవ్ పూర్, మర్కూక్, కొండపాక, కుకునూర్పల్లి, తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లోని 179 గ్రామాలను ఏదో ఒక కార్యక్రమం పేరిట బీఆర్ఎస్ నేతలు చుట్టేశారు. మొత్తానికి నియోజకవర్గంలో ప్రచారంతోపాటూ అన్ని అంశాల్లోనూ బీఆర్ఎస్ ముందంజలో ఉన్నది. లక్షకు ఓట్ల మెజార్టీ సాధనే. లక్ష్యంగా ఎంచుకున్న అధికార పార్టీ ముందుకు సాగుతూ

వ్యూహాలు..శిక్షణ

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సారెడ్డి సైతం బిజెపి, బీఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను పెద్ద ఎత్తున పార్టీలో చేర్చుకుంటూ కండువాలు వేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు సైతం తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పార్టీ అభ్యర్థి తూంకుంట నర్సా నియోజకవర్గంలో పట్టు సాధించడానికి ప్రయ త్నిస్తున్నారు. ఇటీవల ధర్మారెడ్డి పల్లిలోని శోభ లో ఎన్నికల క్యాంపెయిన్ నిర్వహణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీలో అనుసరించాల్సి వ్యూహంపై కార్యాచరణ రూపొందించే పనిలో ఆ పార్టీ ప్రస్తుతం బిజీగా ఉంది. బీజేపీలోనూ హడావిడి మొదలైంది. అప్పుడే కాషాయ పార్టీ కాసులను చూపిస్తుంది. నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ఇతర పార్టీలకు చెందిన ముఖ్యంగా అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు నాయకులు బిజెపి పార్టీలో చేర్చుకుంటున్నారు. కేసీఆర్ పై పోటీకి సిద్ధమైన మాజీ మంత్రి ఈటల రాజేందర్ తన ఉనికిని దాటుకోవ డానికి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల'గజ్వేల్ విజయ శంఖారావం' పేరిట సభను నిర్వహించి బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి



అసంతృప్తులను బీజే చేర్చుకున్నారు. ఇదే జోరును కొనసాగించ దానికి ప్రయత్నిస్తున్నారు.

ఈటలకు వ్యతిరేకంగా ప్రచారం

పార్టీల సందడి ఒకవైపు సాగుతుండగా.. ఎన్నికల ప్రచారం జోరుందుకుంటున్న వేళ కొత్త అంశాలు తెరపైకి వస్తున్నాయి. బీజేపీ. బీఆర్ఎస్ అభ్యర్థు లకు వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి మరికొందరు రంగప్రవేశం చేస్తున్నారు. ఈటలకు వ్యతిరేకం గా ఇటీవల ఆయన సొంత నియోజకవర్గం హుజు రాబాద్కు చెందిన కొందరు 'ఈటల దళిత బాధి తుల సంఘం' పేరిట గజ్వేల్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితులను వేధిస్తున్నారని వారు చెప్పుకొచ్చారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం అమరుల కుటుంబాలను ఆదుకోవడం లేదని ఈ ఎన్నికల్లో ఓడించాలని మరోపక్క ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో 2018 నుండి ఇలాంటి సంఘటనలు సాధారణంగా మారాయి. ఏది ఏమైనా గజ్వేల్ రాజకీయం వేడెక్కుతుందని చెప్పాలి.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

నవతెలంగాణ-చేర్యాల

కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఏఐటీయూసీ బీకేసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. ఏఐటీయూసీ 104వ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం



ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ వద్ద కార్మిక సంఘం జెండాను ఏఐటీయూసీ సీనియర్ నాయకులు గజ్జల సురేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగాలను పరిరక్షించేందుకు కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, గూడెపు సుదర్శన్, రాయగిరి సత్యనారాయణ, మల్లేశం, రాజు, కనకయ్య, ఎల్లయ్య, మల్లయ్య, యాదగిరి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి కార్యకర్తలు వెళ్లాలి

నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి ఇంటికి కార్యకర్తలు వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రచారం నుంచి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేయాలని గజ్వేల్ మండల జడ్పిటీసీ పంగ మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షుడు బెండ మధు అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం బీఆర్ఎస్ పార్టీ విస్తృత కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భారీ మెజార్టీ



తీసుకొచ్చేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, నాయకులు కుమార్, బాబు మోహన్, అల్లం కన్నా రెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్‌కి ఘన నివాళి

నవతెలంగాణ-గజ్వేల్: ఉక్కు మనిషిగా పేరు గాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతిని పురస్కరించుకుని సబ్బుబిళ్ళ మీద సర్దార్ చిత్రాన్ని చిత్రించి ఘన నివాళులు అర్పించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు.



కొండపాక కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం

నవతెలంగాణ-కొండపాక

కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్, ఇన్చార్జి ప్రిన్సిపల్ అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సంస్థానాల విలీనంలో సర్దార్ చేసిన కృషిని



ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీదేవి, అనిత, శ్రీలీల, పద్మ, రాములు, సత్యనారాయణ, వెంకన్న, శివ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలి

నవతెలంగాణ-సిద్దిపేట: రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగులు 1 నవంబర్ నుండి 2024 మార్చి 31 వరకు సంబంధిత సబ్ ట్రెజరీ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్ (ఆన్యువెల్ వెరిఫికేషన్ సర్టిఫికెట్)ను ఏ విధానం ద్వారా నైనా సమర్పించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి, కార్యదర్శి రాజిరెడ్డి తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ మొబైల్, టీ ఎస్ ఫోలియో ఆప్ ద్వారా, మీ సేవా ద్వారా, జీవన ప్రమాణ పత్రము ద్వారా, స్వయంగా సమర్పించవచ్చని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు తమకు ఏది అనుకూలమైతే దానిని అనుసరించాలని సూచించారు.

బీజేపీకి రెండు సీట్లు రావ్

- కాంగ్రెస్‌కు అధికారం రాదు.
- మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-గజ్వేల్: 'తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి రెండు సీట్లు వచ్చే పరిస్థితి లేదు. కాంగ్రెస్‌కు అధికారం వచ్చే అవకాశం నూటికి నూరు శాతం లేదు' అని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం గజ్వేల్ సమీపంలో ఓ కన్వెన్షన్ హాల్‌లో గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణ అభివృద్ధి బృహత్తర పథకం ముఖ్యమంత్రి చేతిలో ఉందన్నారు. మూడోసారి అధికారం రాగానే పట్టణం రూపురేఖలు మార్చేస్తామని అన్నారు. లక్ష పైగా మెజార్టీతో సీఎం కేసీఆర్ గెలిపించుకుంటామని ముక్తకంఠంతో కార్యకర్తలు చెప్పడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు జహంగీర్, మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్ పాల్గొన్నారు.



రైతులను దోపిడీ చేస్తున్న దళారులు

- మార్కెట్ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన బీసీ నాయకులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో మార్కెట్ యార్డ్‌లో మొక్కజొన్న, పత్తి కొనుగోలు చేయకుండా దళారులు, వ్యాపారస్తులు మార్కెట్లో కొనుగోలు చేయక దుకాణాలలో ఇష్ట రాజ్యాంగా కొనుగోలు చేస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని మంగళవారం బీసీ సంఘం నియోజకవర్గ నాయకులు పచ్చబట్ల రవీందర్ మార్కెట్ కార్యదర్శి సృజన్ బాబుకు ఫిర్యాదు చేశారు. తూకంలో తేడాలు ఉన్నట్లు గతంలో తూనికల కొలత శాఖ అధికారులు గుర్తించి, కొంతమందికి జురిమానా కూడా విధించారని తెలిపారు. సీజన్ ప్రారంభమై నెల రోజులు గడిచినా తూనికల కొలతల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మార్కెట్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పత్తి మొక్కజొన్న పంటలకు సంబంధించి తక్కువ ధరకు కొనుగోలు చేసి, రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. సీసీఐ కొనుగోలు కేంద్రం లేకపోవడం వల్ల పత్తి ధర



ప్రభుత్వ మద్దతు ధర రూ.7వేల 50 రూపాయలు ఉంటే రూ 6600 రూపాయలు గరిష్టంగా పెడుతున్నారని అన్నారు.పోటీ వాతావరణం లేకపోవడంతో ఆరుకాలం కష్టం చేసిన రైతులు దోపిడి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

ఆరుగ్యారంటీలతో అధికారంలోకి కాంగ్రెస్

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి గుడికందుల, గణపూర్ గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి దివంగత ముత్యం రెడ్డి దేనని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, నాయకులు



రేపాక తిరుపతి, మాజీ సర్పంచ్ విజయ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, విజయ్ పాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం వాహనాలు తనిఖీ

- ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-తొగుట

ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలను పాటించాలని ఎస్ఐ బి.లింగం సూచించారు. మంగళవారం మండలంలోని మెట్టు వద్ద అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సంబంధిత పత్రాలు లేకుండా ఎవరు డబ్బులు తీసుకువెళ్లిన ఎన్నికల కమిషన్ ఆదేశాను సారం వాటిని అధికారులు స్వాధీనం చేసుకుంటారని తెలిపారు. అన్ని అధారాలతో డబ్బులు తీసుకు వెళ్తే ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. వెంకట్రావుపేట వద్ద చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు ఉన్నారు.



హుస్నాబాద్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్: నవంబర్ 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీసులు మంగళవారం హుస్నా బాద్, అక్కన్న పేట పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని గాంధీనగర్, తోటపల్లి, జిల్లెల్లగడ్డ చౌటపల్లి, మల్లంపల్లి గ్రామాలలో హుస్నాబాద్ సీఐ కిరణ్, ఎస్ఐ మహేష్, అక్కన్నపేట ఎస్ఐ వివేక్, కేంద్ర బలగాలతో ఎస్ఎస్బి (సశాస్త్ర సీమ బాల్) అధికారులు సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాలుపడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 లేద డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. ఎన్నికలకు



సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలని సూచించారు.

ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రతి ఒక్కరూ ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ ఎన్నికల అధికారి, ఆర్డీవో బెన్ శలొం అన్నారు. మంగళవారం సమగ్రత కార్యాలయంలో పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఉదయం 108 మందికి, సాయంత్రం100 మందికి శిక్షణ ఇచ్చినట్లు ఆర్డిఓ పేర్కొన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కాలగకుండా సమయం లోపల ఎన్నికలు ముగించాలని అన్నారు. ఏన్నికల నిర్వహణలో అన్ని ప్రోఫార్మ పైన ఇవి ఎం ల పైన పూర్తీ అవగాహణ కలిగివుండేల అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆర్ ఓ, పి ఓ బుక్కు ను ఒక్కటికి రెండు సార్లు పఠనం చేసి పూర్తి అవగాహణ కలిగి వుండాలని తెలిపారు.



మహిళ రైతులతో డీడీఎస్ సందర్శన



నవతెలంగాణ-చేగుంట
చేగుంట మండలం లోని 10 గ్రామాల మహిళా రైతులు 30 మందిని సెహగల్ ఫౌండేషన్ వారు డక్కన్ డెవలప్మెంట్ సొసైటీ జహీరాబాద్‌నకు క్షేత్రసందర్శనకు మంగళవారం తీసుకొని వెళ్లారు. ఈ క్షేత్ర సందర్శన లో బాగంగా మహిళ రైతులకు డి.డి.యస్ కృషివిజ్ఞాన శాస్త్రవేత్తలు పలు పంటలపై సస్యరక్షణ , సేంద్రియ పద్ధతుల వలన లాభాలు సేంద్రీయ ద్రవణలు, సేంద్రియ ఎరువులు ఎలా తయారు చేయాలి, ఎలా వాడాలో అవగాహన కల్పిస్తారు. అలాగే ఔషధ మొక్కలను ఎలా పెంచాలి, వాటి ఉపయోగాలు , క్షేత్రం లో గల రకరకాలా ఔషధ మొక్కలను గమనించడం జరుగుతుంది, రైతు స్థాయిలో విత్తనాలు ఎలా భద్రపరుచుకోవాలో, రైతు స్థాయిలో కూరగాయల నర్సరి ఎలా పెంచాలి వాటివలన ఖర్చును తగ్గించ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సెహగల్ ఫౌండేషన్ మారుతి అసిస్టెంట్ ప్రోగ్రామ్ లీడ్, విజయ్, శ్రావణ్ ఫిల్డ్ అసిస్టెంట్ లు, మహిళా రైతులు, హాజరయ్యారు.

కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి

- జడ్పీ చైర్ పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రాష్ట్రం పూర్తి స్థాయిలో అభివృద్ధి జరిగిందని తిరిగి కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, ఎన్నికల ఇంచార్జ్ మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పన్యాల భూపతిరెడ్డిలు సూచించారు. ఎన్నికల ఇంటింటి ప్రచారంలో భాగంగా మండలంలోని లింగారెడ్డిపేట మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామంలో చేపట్టారు. కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, మడల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, సర్పంచ్ శివ్వగోని సుగుణమ్మ, నాయకులు శివ్వగోని పెంటాగౌడ్, రాహుల్‌రెడ్డి, కాళ్ళాకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, కోనాయిపల్లి ఉపసర్పంచ్ మన్నె ధర్మేందర్, మహేందర్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా, నరేన్‌రెడ్డి, శ్రీహరిగౌడ్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శిగా ముంద్రాయి లింగం



నవతెలంగాణ-నంగునూరు:బహుజన్ సమాజ్ పార్టీ నంగునూరు మండల ప్రధాన కార్యదర్శిగా రాజగోపాల్‌పేటకు చెందిన ముంద్రాయి లింగం నియమించారు. గతంలో పాలమాకుల సెక్టార్ ఉపాధ్యక్షునిగా ఉన్న ముంద్రాయి లింగంను పదోన్నతి కల్పించారు. అదే విధంగా మండల అధ్యక్షుడు ఖాతా మహేష్ ఎన్నుకున్నారు. అసెంబ్లీ ఇంచార్జి, అసెంబ్లీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి ఆదేశాలను సారం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని లింగం తెలిపారు. తన నియామకం సహకరించిన బీఎస్పీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్): బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్‌లోకి వచ్చి చేరుతున్నట్టు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వంటేరు ఓఎరపతాప్‌రెడ్డి సమక్షంలో మండలంలోని కాళ్ళాకల్ గ్రామానికి చెందిన పంచాయితీ వార్డు సభ్యులు, ఐఎన్‌టీయూసీ అసెంబ్లీ అధ్యక్షులు ఏషం నాగరాజు యాదవ్, ఎస్సీ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు నానెడే అంజనేయులు, బూషబోయిన భరత్ యాదవ్, గ్రామ యువత నాయకులు గానుగ రఘు, భూషబోయిన మహేష్, సాయికుమార్, ఏషం మల్లికార్జున్, హరికృష్ణ, భరత్‌రెడ్డి, గానుగు సంతోష్‌లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీలతో అభివృద్ధి కాదనే లక్ష్యంతోనే పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. రాష్ట్ర నాయకులు పురం రవిముదిరాజ్ పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి నివాళి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్
మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 39వ వర్ధంతిని మంగళవారం హుస్నాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, చిత్తారి పద్మ , వల్లపు రాజు ,పున్న లావణ్య సది, సింగిల్ విండో డైరెక్టర్ కల్లెపల్లి కావ్య వెంకటస్వామి, వెన్నరాజు ,బొంగోని శ్రీనివాస్ ,బిక్క్య నాయక్ ,పోలు సంపత్ ,చిన్నవేని విద్యాసాగర్, మేదరవేణి శ్రీకాంత్, బురుగు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఖబడ్దార్ కాంగ్రెస్ నేతల్లారా

- విమర్శిస్తే సహించేది లేదు
- హత్యా రాజకీయాలతో గెలుస్తామనుకోవడం నీచమైన చర్య
- మెదక్ నుంచి ఏ కార్యాలయాలు తరలివెళ్లాయో బహిరంగ చర్చకు రావాలి
- మెదక్‌ను అనాథగా వదిలేసి వెళ్లిన మైనంపల్లి
- బీఆర్ఎస్ నేతలు చంద్రపాల్, మల్లిఖార్జున్ గౌడ్, గంగాధర్

నవతెలంగాణ-మెదక్
కాంగ్రెస్ నేతల్లారా ఖబడ్దార్.. అబద్దపు మాటలు, అసత్య ప్రచారాలు చేస్తూ విమర్శిస్తే సహించేది లేదని బీఆర్ఎస్ నేతలు మెదక్ మున్సిపల్ ఛైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్ ధ్వజమెత్తారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ హత్యా రాజకీయాలు, గుండా రాజకీయంతో గెలుస్తామనుకోవడం నీచమైన చర్య అని, ప్రజాబలం ఉంటే ప్రజా క్షేత్రంలోకి వెళ్ళాలి తప్పు దాడులు చేయడం సరికాదన్నారు. అహింసకు తావు లేకుండా కేసీఆర్ పాలన జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడితే ప్రతి దాడులు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా మెదక్ జిల్లా కేంద్రం నుంచి 18 ప్రభుత్వ కార్యాలయాలు సిద్దిపేటకు తరలిపోయాయని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తున్నట్లు తెలిపారు. మెదక్ నుంచి ఏ ఒక్క కార్యాలయం ఎక్కడికి



తరలిపోలేదని, పరిపాల సౌలభ్యం దృశ్య మరిన్ని కార్యాలయాలు వచ్చినట్లు తెలిపారు. తెలంగాణ వచ్చాకే జిల్లా కేంద్రం ఆకాంక్ష నెరవేరిందన్నారు. తెలంగాణలో పంజాబ్ ను మించిన ధాన్యం పండుతుందని, ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నయన్నారు. కోన సీమను తలపించేలా తెలంగాణ పచ్చదనంతో కళకళలాడుతుందని తెలిపారు. కాంగ్రెస్ నేతలు జూటా ప్రచారంతో ముందుకెళ్తామంటే, బీఆర్ఎస్ సైనికులు బయటకు వచ్చి తిరగబడితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. మెదక్ పట్టణంలో బుధవారం నుంచి ప్రచారం ప్రారంభం కాబోతుందని, అభివృద్ధి, మారిన పరిస్థితుల పై గడప గడపకు వెళ్ళి ప్రచారం చేస్తాన్నారు. మెతుకుసీమ గడ్డ మీద గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ లు వసంత్ రాజ్, లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి చేయడం సరికాదు

నవతెలంగాణ-తొగుట: దుండగుడు చేసిన హత్యాయత్నంలో తీవ్ర గాయాలపాలైన మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలు కోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మంగళ వారం మండల వ్యాప్తంగా గ్రామలల్లో అలయాల ల్లో పూజలు నిర్వహించి, ముడుపులు కట్టారు. కార్యక్రమంలో ఆయాగ్రామల తాజా,మాజీ సర్పంచ్, ఎంపీటీసీ లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ మిరుదొడి: ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో బాగుండాలని ఉద్దేశంతో మీరు దొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో పెద్ద కవిత రాజు టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాపురెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిరంతరం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. కొండాపూర్ గ్రామస్తులు రాజ మహేందర్ రెడ్డి, సుధీర్, నరేష్, వెంకట్ గౌడ్, రాజు, నవీన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

నవతెలంగాణ-కొండపాక: ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కొండపాక కుకునూరుపల్లి మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కుకునూరు పల్లి గ్రామంలోని రామాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కొండపాక లోని రుద్రేశ్వరాలయంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్పడగ విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో ఉపసర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రోల్ల రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుం సద్గుణ రవీందర్ ఎంపీటీసీల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబా బొప్పాయిపల్లి సర్పంచ్ శ్రీనివాస్ మంగోల్ సర్పంచి కిరణ్ కుమార్ చారి కుకునూరుపల్లి ఎంపీటీసీ భూములు గౌడ్ లగిశెట్టి కనకయ్య బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య సీనియర్ నాయకులు ఏమల్ల రాజిరెడ్డి,సురేందర్ రెడ్డి , యాటెల్లి మల్లయ్య మర్పడగ ఉపసర్పంచ్ యాదగిరి పిఏసిఎస్ డైరెక్టర్ సెల్ బాల్ నర్సయ్య, బొంతల శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ : మెదక్ ఎంపీ దుబ్బాక నియోజకవర్గం బీఆర్ ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి మీద సోమవారం జరిగిన దాడి విషయంలో వారి కొరకు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి.యస్ రూబెను ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. కార్యక్రమంలో యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు యాకోబు, గౌరవాధ్యక్షులు బాపురెడ్డి, సెక్రటరీ మాణిక్యరావు, ట్రెజరర్ జయం త్, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టఫర్, జెంట్ సెక్రెటరీ జేమ్స్, వర్కింగ్ ప్రెసిడెంట్ యోహాను, కన్వీనర్ జయరాజు, వివిధ మండల్ ఇన్చార్జ్ పాస్టర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరు దొడ్డి : మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి చేయడం సరికాదని బీఆర్ఎస్ మిరుదొడ్డి మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, సర్పంచ్‌లు జోగారి బాల నరసింహులు, సిద్ధి భారతి భూపతి గౌడ్, పెద్ది కవితలు అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండలంలోని లింగుపల్లి, మల్లుపల్లి, కొండాపూర్ అల్వాల్ తో పాటు పలు గ్రామాల్లో ప్రతిపక్ష పార్టీల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. అనంతరం మండల కేంద్రంలో స్వచ్ఛందంగా వాణిజ్య వ్యాపారస్తులు బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, కిష్టయ్య, ఏఎంసీ చెర్మెన్ వలాల సత్యనారాయణ, లింగం, ప్రజాప్రతినిధు లు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై యుట్యూబ్ ఛానల్ రిపోర్టర్ బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు హత్యయత్నం చేయించడం దురదృష్ట కరమైన ఘటన అని పద్మనాభంపల్లి హనుమాన్ దేవాలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐలయ్య, అశోక్, శంకరయ్య, హరీష్, రమేష్ తదితరులు ఉన్నారు

నవతెలంగాణ-నంగునూరు: మెదక్ ఎంపీ, ప్రస్తుత దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దుబ్బాక నియోజకవర్గంలో భౌతిక దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ టీపీ మండల అధ్యక్షుడు ఎం.డీ.ఇమ్రాన్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమ న్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల్లోకి వెళ్ళే హక్కును భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సమం జసం కాదని తెలియజేశారు.

నవతెలంగాణ-సిద్దిపేట : నిన్న జరిగిన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తి దాడిని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు ఎప్పుడు కూడా ఇలాంటి సంఘటన జరుగలేదని, ఇలాంటివి జరగకుండా చూసుకునే బాధ్యత ప్రతి రాజకీయ నాయకునిపై, కార్యకర్తపై ఉందన్నారు. మంత్రి హరీష్ రావు నియోజకవర్గంలోని ప్రభుత్వ హస్పత్రికి ఎంపీ పై దాడి జరిగిన స్థలానికి కూతవెట్టు దూరంలో వున్నప్పటికి ప్రభుత్వ దవాఖానలో ఎందుకు చికిత్స చేయించకుండా హైద్రాబాద్‌లోని



ప్రయివేట్ దవాఖానకు ఎందుకు తీసుకపోయారని ప్రశ్నించా రు. హరీశ్ రావు ఆరోగ్య శాఖ మంత్రి అయ్యాక సిద్దిపేటలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నాం అని గొప్పలు చెప్పుకునే మీకు, ఎందుకు ప్రభుత్వ వైద్యం చేయించుకోవడం లేదో ప్రజలకు చెప్పాలన్నా రు. సిద్దిపేటలోని ప్రభుత్వ దవాఖానలో వైద్యుల పైనా నమ్మకం లేకనా లేదా సరైన వసతులు ప్రభు త్వం కలిపించలేదనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, నాయకులు పర్శరాములు యాదవ్, ఉడుత జయంత్, స్వామి, కలువ జగన్, నాగరాజు, వేణు, శేషు, రాజు, ఎల్లం, ముత్యం పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట: మెదక్ పార్లమెంటు సభ్యులు, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో కత్తిపోటు గురయ్యాడు యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొత్త ప్రభాకర్ రెడ్డి తొందరగా కోలుకోవాలని చేగుంట బి.ఆర్.ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, మంగళవారం కర్ణంపల్లి ఎల్లమ్మ, మహంకాళి, శివాలయం, దర్గా, చర్చిలలో ప్రార్థనలు చేశారు. ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, ప్రవీణ్ కుమార్, మేకల పరమేష్, కొండల్ రెడ్డి, సుభాష్ రెడ్డి, జీవన్ రెడ్డి, పట్నం తనీషా, మైలారం రామచంద్రం, క్రాంతి, భాగ్యరాజ్, వడ్డేపల్లి నరసింహులు, బి. రమేష్, రాజు రెడ్డి, కొలుపుల స్వామి, ఎర్ర యాదగిరి, ఎరుకలి లక్ష్మణ్, సోమ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)
దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన కత్తి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్‌లు పేర్కొన్నారు. మంగళవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా, కోనాయిపల్లి ఉపసర్పంచ్ మన్నె ధర్మేందర్, దండుపల్లి ఉపసర్పంచ్: మహేదర్‌గౌడ్, అఫ్సర్, శైలేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)
తూప్రాన్ మండలంలో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపడుతున్నట్టు బీఆర్ఎస్ పార్టీ తూప్రాన్ మండల అధ్యక్షులు బొల్లంపల్లి బాబులిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఆధర్య గ్రామం మల్కాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బస్వన్నగారి సత్యనారాయణగౌడ్, తూప్రాన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కావేరి భగవాన్‌రెడ్డి, నాయకులు గడ్డి వెంకటేష్‌యాదవ్, సర్పంచ్ మన్నె మహాదేవి. ఉపసర్పంచ్ పంజాల అంజనేయులుగౌడ్, నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



హామీలు సరే.. అమలేది?



పొర్లుతున్న ప్యారవరం వాగు

- ప్యారవరం వంతెన కలేనా?
- పూర్తి చేస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎమ్మెల్యే
- నేటికీ అమలుకు నోచుకోని వైనం
- ప్రజలకు తప్పని ప్రయాణ ఇక్కట్లు
- వర్షాకాలంలో వాగులు పొంగితే ప్రయాణాలు బంద్
- వర్షాలు రాగానే అధికారుల హల్చల్

'రాబోయే ఎన్నికల్లో తాము ఎలాగైనా అధికారంలోకి రావాలని అనుకోవడంలో తప్పులేదు. కానీ అందుకు ఇస్తున్న హామీలతోనే వస్తోంది సమస్యంతా. జనాలను ఆకర్షించేందుకు ఓట్లు వేయించు కునేందుకు ప్రతీ పార్టీ కూడా ఉచితాల వర్షాలను కురిపించేస్తు న్నాయి. తామి చ్చే హామీలు ఆచరణ సాధ్యమేనా, దాని ద్వారా ప్రభుత్వంపైన తద్వారా జనాల పైన పడే ఆర్థిక భారమెంత? అని ఏమాత్రం ఆలోచించటం లేదు. ఆ నిముషానికి హామీలను ఇచ్చేసి ఓట్లేయించుకుంటే చాలు అన్న పద్ధతిలోనే పార్టీలన్నీ వెళ్తున్నాయి. రాజకీయ పార్టీలు పెట్టే మేనిఫెస్టోలలో ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలను చేకూర్చే హామీలు ఒక్కటి కూడా ఉండడం లేదు. నేతలంతా తాత్కాలిక ఉపశమనాలతో ఓటర్లను ఆకర్షించే విధంగా పథకాలను రూపొందించి ప్రచారాలు కొనసాగిస్తున్నారు తప్పా.. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడం లేదు.'



రాకపోకలు నిలిపివేస్తూ పహారా కాస్తున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ-ఝరాసంగం

ప్రజలు దీర్ఘకాలంగా ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నా రాజకీయ నాయకులెవరూ పట్టించుకునే పాపాన పోవట్లేదు. స్థానికంగా ఉన్న ముఖ్యమైన సమస్యలపై మాట్లాడకుండా ప్రచారం సాగిస్తున్నారు. మండల పరిధిలోని ప్యారవరం గ్రామ వాగుపై వంతెన లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే అందుకు నిదర్శనం. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ గ్రామంలో 115 గృహాలు, 578 మంది జనాభా ఉన్నారు. ఝరాసంగం మండల కేంద్రానికి బొప్పన్‌పల్లి మీదుగా 5.6 కిలోమీటర్ల దూరంలో ఈ గ్రామం ఉంది. కాగా ఈ ప్యారవరం వాగుపై బ్రిడ్జీ వంతెన నిర్మించాలని కోరుతూ గత ఐదేండ్లుగా స్థానికులు విన్నవిస్తూనే ఉన్నారు. అయితే ఈ వంతెన నిర్మాణానికి దాదాపు 2 కోట్ల నిధులు అవసరమని ప్రాథమిక అంచనా వేశారు. దాంతో గత వర్షాకాలంలో నైనా వంతెన నిర్మాణం పూర్తవుతుందని ఆశించినప్పటికీ.. గ్రామస్తులకు నిరాశే మిగిలింది. దీంతో స్థానికులు వేరే ఊర్లకు వెళ్లాలన్నా.. పొలాల వద్దకు వెళ్లాలన్నా నానా అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో వ్యవసాయానికి సంబంధించి ఎరు వులు, మందులు, రేషన్ సరుకులు, ఇతర మండల కార్యాలయాల వివిధ పనుల కోసం మండల కేంద్రానికి వెళ్లాలంటే.. దేవరంపల్లి, ఈదులపల్లి గ్రామాల మీదుగా 10.7 కిలోమీటర్లు దూర ప్రయాణం చేసి వెళ్తున్నట్టు స్థానికులు వాపోతున్నారు. నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేస్తామని గత ఎన్నికల్లో ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కానీ నేటికీ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వాగుపొంగుతే రాకపోకలు బంద్..

గ్రామానికి ఆనుకొని ఉన్న వాగుపై వంతెనలేక వర్షాకాలంలో ప్రయాణాలు నిలిచిపోతాయి. పెద్ద ఎత్తున ప్రవహించే నీటి ప్రవాహంతో వాహనాలను ప్రతి సంవత్సరం దారి మళ్లించాల్సి వస్తున్నది. ప్రతి వర్షాకాల సీజన్లో ఇదే పరిస్థితి నెలకొంటోంది. నీటి ప్రవాహ ఉధృతి ఎక్కువగా ఉండడంతో పలుమార్లు ప్రమాదాలు కూడా జరిగాయి.

అదే విధంగా మండల పరిధిలోని ఎల్గోయి, రెజింతల్ గ్రామ శివారులో మామిడి వాగుకు వంతెన లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డుపై కరాటక రాష్ట్రంలోని బీదర్,ఓరాధ్,బాల్కీ,తదితర ప్రాంతాల నుంచి భక్తులు శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయానికి నిత్యం వందల సంఖ్యలో వాహనాలను నడుపుతుంటారు. అంతే కాకుండా రైతులు పండించిన చెరుకును ట్రైడెంట్ చెక్కర కర్మాగారానికి తరలిం చేందుకు ప్రతీయేడు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఇక వర్షాకాలం వచ్చిందంటే చాలు ప్రత్యామ్నాయ దారిని చూసుకోవాల్సిందే. గతంలో వాగు పొంగు తున్నప్పుడు ప్రజలు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలూ ఉన్నాయి. ఇలా అనేక గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యలు ఉన్నప్పటికీ.. నేతలెవరూ వాటిపై ప్రచారాల్లో మాట్లాడట్లేదు. పక్షం రోజుల్లో తమ ప్రచారం ముగించుకొని ఎలాగైనా అధికారం చేపట్టాలనే కుతూహలం తప్పా.. సమస్యల పరిష్కారానికి చర్యలు మాత్రం తీసుకునేలా కనిపించడం లేదని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి..

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని మల్లికార్జునపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ యువనాయకుడు కార్తీక్ ఆధ్వర్యంలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. పోచారం యాదమ్మ, పోచారం సురేష్, కర్చర్ల కేశవ రావు, మ్యాతారి కుమార్, తాలెల్మ పెద్ద మల్లయ్య, యేసు, చిన్న మల్లయ్య తదితరులకు కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు మెంబర్ రాజు, నాయకులు కుమార్, బుచ్చయ్య, నగేష్, లింగయ్య, బాబు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపై దాడి హేయనీయం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తితో దాడికి పాల్పడటం హేయనీయమని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి.. నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇంత పచ్చటి తెలంగాణని చూసి ఓర్వలేక కంటగుంపుతో కాంగ్రెస్ తన ట్రేడ్ మార్క్ హింసా రాజకీయాలకు తెర తీసిందని ఆరోపించారు. అసలు కాంగ్రెస్ అంటేనే కల్లోలమని విమర్శించారు. ఎంపీ హత్యాయత్నానికి దుండగుడిని పురిగొల్పిన వారందరి వివరాలు సేకరించి.. వారు ఎవరైనా తీవ్రమైన శిక్ష విధించాలని తెలంగాణ పోలీస్ శాఖ ఒక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు బీఆర్ఎస్ ఖేడ్ మండలాధ్యక్షుడు పరమేశ్వర్, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి, జుజాల్ పూర్ సర్పంచ్ జైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ ప్రాంతంలోని గాంధీనగర్ కాలనీలో ఇటీవలే ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. అక్కడ ఎలాంటి వీది లైట్లు గానీ, సీసీ కెమెరాలు గానీ లేకపోవడంతో నిత్యం కొంతమంది యువకులు వచ్చి మందు సేవిస్తూ గొడవలు పెట్టుకుంటున్నారు. ఈ క్రమంలో జరిగన గొడవల్లో పదిరోజుల క్రితం అజీమ్ అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. దాంతో ఆ ప్రాంతంలో బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తన సొంత నిధులు రూ.18వేలతో సీసీకెమెరాలు, అలాగే వీధి లైట్లు వేయించారు. ఆ సీసీ కెమెరాలను కూడా మృతి చెందిన వ్యక్తి తల్లిదండ్రుల చేతుల మీదుగా ప్రారంభించారు.. ఈసందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఏ కుటుంబానికి మళ్లీ ఇలాంటి అన్యాయం జరగొద్దని.. ముందు జాగ్రత్తగా సీసీ కెమెరాలో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, సందీప్ కుమార్ తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-పటాన్‌చెరు

జాతీయ రహదారి దాటుతున్న ఓ మహిళను బైక్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిట్కుల్ గ్రామానికి చెందిన మహేశ్వరి (50) మంగళవారం మధ్యాహ్నం ఇస్నాపూర్‌లో తన ఓటర్ నమోదు చేయించుకోవడానికి వచ్చి.. తిరిగి జాతీయ రహదారి దాటుతున్నది. ఇదే సమయంలో సంగారెడ్డి వైపు నుంచి పటాన్‌చెరు వైపు వస్తున్న బుల్లెట్ బైక్ వేగంగా ఆమెను ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త వీరనారాయణ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సురేందర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

ఎంఐఎం బహిరంగ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని మిలాద్ గ్రౌండ్‌లో రేపు(గురువారం) జరగనున్న ఎంఐఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రెసిడెంట్ అడ్వకేట్ నిజాముద్దీన్ పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ హాజరవుతారన్నారు.

ప్రతీ ఇంట్లో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-జహీరాబాద్



బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతీ ఇంట్లో కనబడుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు అన్నారు. మండలంలోని అనెగుంటా గ్రామంలో టీఎస్ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, ఎన్నికల ఇంఛార్జి దేవీప్రసాద్, రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్, టెలికాం మెంబర్ శంకర్ నాయక్,ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, పార్టీ మండలాధ్యక్షుడు తట్టు నారాయణ, చైర్మెన్ మచేందర్, రైతు బంధు అధ్యక్షులు తాజ్ ఉద్దీన్‌తో కలిసి మంగళవారం ప్రచారం నిర్వహించరు. కాగా గ్రామ ప్రజలు డోలు, చప్పుళ్లతో ఘనంగా స్వాగతం ఆయనకు పలికారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు మాట్లాడుతూ.. 'నేను లోకల్.. మీ బిడ్డను. మరొకసారి నన్ను ఆశీర్వదించండి' అని అన్నారు. ఘన స్వాగతం పలికిన అనేగుంటా గ్రామస్తులకు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మాణిక్యమ్మ, మండల అధ్యక్షురాలు సరస్వతిరెడ్డి, అనుషమ్మా, మంజుల, శీలా రమేష్, పుణ్యమా, ఎంపీటీసీ తట్టు అరుణ నారాయణ, మాజీ సర్పంచ్‌లు హనుమన్న, జగదీష్ పా టిల్, జగదీష్, పార్టీ ప్రెసిడెంట్ జగనాథం తదితరులు పాల్గొన్నారు.

దళితులను అన్ని విధాలా ఆదుకుంటాం

నవతెలంగాణ-పుల్కల్

దళితులను అన్ని విధాల ఆదుకోవడమే కాకుండా.. ప్రతీ దళితడిని లక్షాధికారిని చేయడమే బీఆర్ఎస్ లక్ష్యమని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ శివారులో ఉన్న ఏఎస్ కళ్యాణ మండపంలో మంగళ



వారం నిర్వహించిన దళితుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇక రోజులు దగ్గర పడ్డాయన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్న మోసపూరిత వాగ్దానాలను ఏ ఒక్కరు నమ్మొద్దన్నారు. దళితబంధు పథకాన్ని ఆందోల్ నియోజకవర్గంలో తమ బంధువులకే ఇచ్చారని అనడం సిగ్గుచేటన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మాల, మాదిగ తేడా లేకుండా సుమారు 101 మందికి దళిత బంధు ఇచ్చామన్నారు. అలాగే దళితవాడల్లో రూ.20 లక్షల వ్యయంతో సీసీరోడ్లు వేయించామన్నారు. ఇకముందు కూడా ప్రజల కు సంక్షేమ పథకాలు అందాలంటే.. మరోమారు కేసీఆర్ సీఎం కావాలన్నారు. కాబట్టి ప్రజలందరూ ఐక్యంగా ఉండి.. బీఆర్ఎస్‌కు ఏటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాహుల్ కిరణ్, నియోజకవర్గ ఇన్చార్జి ఫారుక్ హుస్సేన్, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్, సంజీవయ్య, ఇరు మండలాల అధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్, శివ, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల దళిత పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల గ్రామానికి చెందిన సుమారు 50 మంది యువకులు బీఆర్ఎస్ యువ నాయకుడు శ్రీకాంత్ చారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సోదరుడి కుమారుడు సంతోష్ రెడ్డి చేతుల సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి సంతోష్‌రెడ్డి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు పటాన్చెరువు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి యువత బీఆర్ఎస్‌లో చేరడం సంతోషదాయకమన్నారు. మూడోసారి మహిపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలవగానే స్థానికంగా ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మద్ది శేఖర్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఫయాజ్ షరీఫ్ , విద్యార్థి విభాగం అధ్యక్షులు రాము, మద్దుల రాజశేఖర్, భాస్కర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (నవంబర్ 1వ నుంచి 30 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సిహెచ్. రూపేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దని, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టవద్దన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలని సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

'మీరే నా ఆరోగ్యానికి బలం'



నవతెలంగాణ-సంగారెడ్డి

'మీరే నా ఆరోగ్యానికి బలం' అని నియోజకవర్గ ప్రజలను, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, టీఎన్జీవోస్ మాజీ అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఖర్గే వచ్చి ప్రచారం చేసినప్పటికీ..ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి గెలిలిచే ప్రసక్తి లేదన్నారు. అసెంబ్లీలో ఉన్నా.. హాస్పిటల్‌లో ఉన్నా ఫోన్‌లో స్పందించే వ్యక్తి చింతా ప్రభాకర్ అని ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించే విధంగా ప్రతీ కార్యకర్త సైనికుడి వలే పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ బుచ్చిరెడ్డి, ప్రేమానందం, శ్రీధర్ రెడ్డి, ఆత్మకూరు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల పోటాపోటీ ప్రచారం





నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఎన్నికల ప్రచారం పోటాపోటీగా సాగుతోంది. మండలంలోని ఆయా గ్రామాల్లో పార్టీల నాయకులు ఉదయం నుంచి రాత్రి వరకు తమ ప్రచారాలు చేస్తు న్నారు. బీఆర్ఎస్ తరఫున అధికార ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్య ంలో నాయకులు గడపగడపకు తిరుగుతూ.. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకాల గురించి ఓటర్లకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

దేశ రక్షణలో ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి



నవతెలంగాణ-జోగిపేట

దేశ రక్షణలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివని అందోల్ జోగిపేట మున్సిపల్ 17 వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. మొట్ట మొదటి మహిళా ప్రధాని, దివంగత నేత ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ.. హరిత విప్లవం, పేదరిక నిర్మూలన కోసం ఆమె ఎంతగానో కృషి చేశారన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగ సురేష్, హరికృష్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశం, ప్రవీణ్, శ్రీనివాస్, మధు, రాజు, సతీష్, శరత్ బాబు, రామకృష్ణ, కృష్ణ, రాజశేఖర్, రాధాకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్‌లు ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్‌లో నామినేషన్‌లు ప్రశాంతంగా జరిగేం దుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో పాండు, నోడల్ అధికారి, డీఎస్పీ బాలాజీలు తెలిపారు. నామినేషన్‌లకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లను మంగళవారం వారు పరిశీలించారు. 100 మీటర్ల దూరంలో కార్యకర్తలు, ర్యాలీలు లాంటివి ఆపేలా ఏర్పాటు చేయాలని, నామినేషన్ కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అనుకూలమైన ఏర్పాట్లు చేయాలని జోగిపేట సీఐ నాగరాజుకు సూచించారు. ఈ కార్యక్రవ ంలో తహసీల్దార్ ఆంటోనీ, డిప్యూటీ తహసీల్దార్ మధుకర్ రెడ్డి, ఎస్ఐ అరుణ్ కుమార్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్, కమిషనరేట్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్





నవతెలంగాణ-సంగారెడ్డి

వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి కలెక్టరేట్, పోలీస్ కమిషనరేట్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ వల్లభాయ్ పటేల్ చిత్రప టానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వల్లభాయ్ పటేల్‌కు తెలంగాణ రాష్ట్రంతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. వందలాది సంస్థానాలను ఒక్కటి చేసిన మహనీయుడికి ఘననివాళి అర్పిస్తూ, జాతి సమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులు, సిబ్బందితో 'దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకితభావంతో కృషి చేస్తానని, తోటి వారందరిలో ఈ భావనను పెంపొందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను పటిష్టపరిచేందుకు తోడ్పాటును అందిస్తానని' ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టరేట్‌లో డిఆర్ఓ నగేష్, వివిధ శాఖల అధికాంలు, కలెక్టరేట్ ఏఓ, ఉద్యోగులు, పోలీస్ జిల్లా కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళ్యాణి, డీఎస్పీ బాలాజీ, ఐటిసెల్ డీఎస్పీ రఘు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్స్ శివలింగం, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, కంట్రోరామ్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, ఆర్ఐలు రాజశేఖర్, రామరావ్, ఆఫీసు సూపరింటెండెంట్స్‌లు వెంకటేశం, అశోక్, మరియు సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు చూసి బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి



నవతెలంగాణ-మునిపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి.. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పిలుపునిచ్చారు. మండలంలోని అంతారం పెద్ద చెల్మెడా గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా పలువురు పార్టీ చేరగా.. కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గ్రామంలోని జీవన్ముక్త దేవాలయంలో పూజలు నిర్వహించి.. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రైతులకు అండగా నిలుస్తూ రైతులు గర్వపడేలా వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎడ్ల శివశంకర్, జెడ్పీటీసీ సభ్యురాలు మీనాక్షి, సీనియర్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్, మాజీ సర్పంచ్ సిద్దన్నపాటిల్, సర్పంచులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



ఎంపీ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న కార్పొరేటర్

నవతెలంగాణ-రామచంద్రాపురం

మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ ఖండించారు. ఈ మేరకు ఎంపీ ప్రభాకర్ రెడ్డి సతీమణి మంజులతను మంగళవారం కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎంపీ త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. రాజకీయ పోటీ ఉండాలి తప్పా.. వ్యక్తిగతంగా ఘర్షణలకు పాల్పడడం తగదని హితవు పలికారు.

'ఆరు గ్యారంటీ'లతో అధికారం మాదే



నవతెలంగాణ జహీరాబాద్

ఆరు గ్యారంటీ పథకాల హామీతో వచ్చే ఎన్నికల్లో తామే అధికారంలోకి వస్తామని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ ఏమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ అన్నారు. 'వస్తున్నా... మీ కోసం' కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్‌లోని హెూతి(కె) తాండా, నాగ్‌శెట్టితాండా, శేఖపూర్ తాండాల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ ప్రతీ నెల రూ.2500 అందిస్తామన్నారు.అలాగే రైతు కూలీలకు ఏడాదికి రూ.12,000, ఆడబిడ్డల పెళ్ళికి లక్ష సాయంతో పాటు తులం బంగారం అందిస్తామన్నారు. పదేండ్ల కేసిఆర్ పాలనలో ఒక్కరికీ కూడా ఇండ్లు ఇవ్వలేదని, రైతు రూణ మాఫీ చేయకుండా రైతులను మోసం చేశారన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అందరూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయాలన్నారు.

హెూతి(కె) తాండాకు చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు బీమ్‌సింగ్ అనారోగ్యానికి గురైన విషయం తెల్సుకుని.. వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. నాగ్‌శెట్టి తాండాలో పార్టీ నాయకులు హిరనాయక్, జమిబాయ్ ఇటీ వల మరణించగా.. వారి ఇంటికి వెళ్ళి చిత్ర పటాళ్లకు నివాళ్లర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఉజ్వల్‌రెడ్డి, నరసింహారెడ్డి, భాస్కర్ యాదవ్, శుక్లవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు



ప్రజల బాగోగులు చూసే నాయకుడు సమాజానికి అవసరం

నవతెలంగాణ-పటాన్‌చెరు

కుల, మత బేధం లేకుండా అన్ని వర్గాల వారిని సమ దృష్టితో వారి బాగోగులను చూసే నాయకుడు సమాజానికి ఎంతో అవసరమని కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ సతీమణి కవిత అన్నారు. పటాన్‌చెరు మండలం క్యాసారం గ్రామంలో మైబి సుభాని దర్గాలో పూలచద్దర్ కప్పి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల బాగోగులు చూసే నాయకుడు సమాజానికి అవసరమని అలాంటి వారిని ఎన్నుకోవాలన్నారు. నాయకుల కోసం సమాజం కాకుండా.. సమాజం కోసం నాయకుడు అయ్యే వ్యక్తి నీలం మధు ముదిరాజ్ అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో నీలం మధు ముదిరాజ్ కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్ర మంలో అమీర్, పాషా, ఎండి ఇమ్రాన్, షాన్,ఖలిం, మహమూద్, మబ్బుల్, జాంగిర్, ఇస్మాయిల్, సుల్తాన్, రాజు గౌడ్,మల్లేశం, నరేష్ యాదవ్,అశోక్, శ్రీనివాస్ చారి, యాదయ్య, మాణిక్యం, ముస్లిం సోదరులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం..



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని మాదారం, నల్తూర్, లక్ష్మీపతి గూడెం, కోడకంచి గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పటాన్చెరు అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి మద్దతుగా జెడ్పీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, వెంకటేశం గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ, గూడెం మధుసూదన్ రెడ్డి సతీమణి కల్పన, యువ నాయకులు గూడెం విక్రమ్ రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డిల బృందం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు సంబంధించి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నాయికోటి రాజేష్ బృందం పాల్గొన్నారు.



సదాశివపేట : సదాశివపేట పట్టణంలోని 16వ వార్డులో కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ వారి అనుచరులతో, పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ఓటర్లకు అందజేస్తూ.. ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ ఎన్నికల్లో మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపట్టే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతా ఆదర్శ్ కుమార్, చంద్రశేఖర్, సోమశేఖర్ యాదవ్, ఇన్యత్ అలీ, ఖాదిర్, ఎజాస్, అయూబ్, సున్నం కిరణ్, రాము, కృష్ణ, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రేక్‌ఫాస్ట్‌కు అదనపు బడ్జెట్ కేటాయించాలి

నవతెలంగాణ - మెదక్

పాఠశాలల్లో విద్యార్థులకు అమలు చేస్తున్న బ్రేక్ ఫాస్ట్ కు అదనపు బడ్జెట్ కేటాయించాలని మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యద ర్శులు రుప్లీ, నర్సమ్మ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఈవో రాదా కిషన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించడానికి సరియైన బడ్జెట్ కేటాయించకుండా కార్మికులతో వెట్టి చేయించుకునే విధంగా ఇడ్లీ ,పూరి, బొంబాయి రవ్వతో ఉప్మా, కిచిడి దానికి సంబంధించిన చట్నీలు తయారుచేసి విద్యార్థులకు వడ్డించాలని ప్రభుత్వం జీవోను జారీ చేసిందన్నారు. కానీ దానికి సంబంధించిన డబ్బులు ఇవ్వడంలో మాత్రం మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ఉందని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికుల బడ్జెట్



కేటాయించాలని, విద్యార్థుల బ్రేక్ ఫాస్ట్ కు ప్రతి విద్యార్థి కి రూ. 25 లు పెంచాలన్నారు. ఒక విద్యార్థికి రూ.10. 50 పైసల నుండి పది రూపాయల యాభై పైసలు చెల్లించి పూరీలు, ఇడ్లీలు పెట్టాలని అది ఉదయం 8 గంటల లోపు చేయాలని అధికారులు హుక్కుమ్ జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. హెూటల్లో ఒకరు టిఫిన్ చేస్తే రూ. 30 నుండి 40 రూపాయలు చెల్లిస్తున్నారన్నారని, కానీ ఒక్కొక్క స్కూల్లో వంద మంది విద్యార్థులు ఉంటే ఒక్క విద్యార్థికి 10:30కు టిఫిన్ ఏ విధంగా తయారవుతుందని ప్రశ్నించారు. కేవలం ఎనిమిది రూపాయలు విద్యార్థికి ఇచ్చి రూ. 2000 ల జీతం ఇస్తామనడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పని భారం పెరుగుతుందని, డబ్బులు అదనంగా ఖర్చవుతుంది కాబట్టి ఈ పథకం సజావుగా సాగాలంటే ప్రతి విద్యార్థికి రూ. 25లు అల్పాహారానికి చెల్లించాలన్నారు. అదేవిధంగా వంట సామాగ్రి గ్యాస్ తదితర సామాగ్రి కోసం ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలన్నారు. గత 20 సంవత్సరాల కింద ఇచ్చిన వంట సామగ్రి పాడై పోయాయని కొత్తవి సరఫరా చేయాలన్నారు. టిఫిన్ కోసం కేటాయించి కోడిగుడ్డు మార్కెట్ లో ధర రూ. 6, 7 లకు పెరిగిందని, వర్కర్ల మీదనే భారం పడుతుందన్నారు. గుడ్డుకు ఐదు రూపాయలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుందని, గుడ్లను బాయిల్ చేసి పెట్టినందుకు రూ. 8 చెల్లించాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బస్వరాజు, మధ్యాహ్న భోజన కార్మిక నాయకులు లక్ష్మీ, యాదమ్మ, పద్మ, దుర్గమ్మ, బుచ్చమ్మ, నర్సమ్మతదితరులు పాల్గొన్నారు.

ఎంపీ గన్‌మెన్‌లను అభినందించిన ఎస్పీ

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రాణాలకు తెగించి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని కాపాడిన పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ (గన్‌మెన్) ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, ఏఆర్ కానిస్టేబుల్ గంగారాంలను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మంగళవారం అభినందించి.. రివార్డులు అందజేశారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం రోజున ప్రచారం అనంతరం ఓ వ్యక్తిని పరామర్శించి తన కారు వద్దకు చేరుకున్నాడు. ఈ క్రమంలో ఓ అనుమానాస్పద వ్యక్తి ఎంపీపై కత్తితో దాడికి పాల్పడగా.. గన్‌మెన్‌లు వెంటనే స్పందించి తమ ప్రాణాలను లెక్కచేయకుండా నిందితుడిని పట్టుకున్నారు. దాంతో ఎంపీ ప్రాణాలకు ముప్పు తప్పింది. ఈ ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ కూడా గాయపడ్డారు. కాగా సకాలంలో స్పందించి ఎంపీ ప్రాణాలు కాపాడిన గన్‌మెన్‌లను ఎస్పీ అభినందించారు. ప్రతీ పీఎస్ఓ కూడా వీఐపీని అనుక్షణం వెన్నంటు ఉంటూ, సెక్యూరిటీ పరంగా ఎలాంటిలోపాలు లేకుండా చూడాలన్నారు. వీఐపీ సెక్యూరిటీనే పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ ప్రథమ కర్తవ్యమని, ఏ క్షణం కూడా ఏమరపాటుగా ఉండడం తగదన్నారు.

నందినికి రూ.5 లక్షల నగదు పురస్కారం

నవతెలంగాణ-మునిపల్లి



ఇటీవల నిర్వహించిన ఆసియా క్రీడల్లో కాంస్య పథకం సాధించిన మునిపల్లి మండలం బుదేరా డిగ్రీ కళాశాల విద్యార్థిని అగసర నందినికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5 లక్షల నగదు పురస్కారం లభిం చింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ నికోలస్ ఇట్టి పురస్కారాన్ని మల్కాజిగిరి లోని ఓ జూనియర్ కళాశాలలో అందజేశారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత విభాగం అడిషనల్ సెక్రటరీ హనుమంతు నాయక్, జాయింట్ సెక్రటరీ స్థానిక ప్రిన్సిపాల్ అరిఫా తెహసిన్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సక్రమంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

రాబోయే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని భారత ఎన్నికల సంఘం ముఖ్య ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ అన్నారు. సోమవారం రాత్రి న్యూ ఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం ముఖ్య ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ సన్నద్ధతపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేత, అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస్, ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్ పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థుల వివరాలు యూడీఐసీ వెబ్ పోర్టల్‌లో

నవ తెలంగాణ నర్సాపూర్



పదో తరగతి విద్యార్థుల వివరాలు యు డి ఐ సి వెబ్ పోర్టల్‌లో ఉంచాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన సెస్ పరీక్ష నిర్వహణను సందర్శించి పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 3,6 , 9 వ తరగతి లు చదువుతున్న విద్యార్థులకు ఈ పరీక్షలను నిర్వహించి వారి సామర్థ్యాలను పెంపొందించడానికి ఉపాధ్యాయులు తోడ్పడాలని ఆయన గుర్తు చేశారు. మండలంలోని ఆయా పాఠశాలలో యూ డి ఐ సి ప్లస్ విద్యార్థుల డ్రాప్ బాక్స్ క్లియర్ చేయవలసిందిగా ఎంఈఓ కు ఆదేశించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చానాయక్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు విఠల్ , ఉపాధ్యాయులు సామ్యా నాయక్ తదితరులు ఉన్నారు.

సునీతాలక్ష్మారెడ్డి గెలుపే ధ్యేయం

- మాసాయిపేటలో ప్రారంభమైన ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ- వెల్దుర్తి

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ బి ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి మంగళవారం మాసాయిపేట మండల కేంద్రంలో విఠలేశ్వర ఆలయంలో హనుమాన్ దేవాలయంలో శిరిడి సాయిబాబా దేవాలయంలో రామంతపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి మాసాయిపేట రామంతపూర్ లింగారెడ్డిపల్లి రామంతపూర్ తాండ బొమ్మారం నాగసానిపల్లి కొప్పులపల్లి పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఆటోవాలా నిజాయితీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఆటోలో మర్చిపోయిన ఓ మహిళ హ్యాండ్ బ్యాగును ఆటో డ్రైవర్ పటాన్ చెరు పోలీస్ స్టేషన్‌లో అప్పజెప్పి నిజాయితీని చా టుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. శేరిలింగంపల్లి గుల్మోర్ పార్క్‌కు చెందిన లలిత మంగళవారం మధ్యాహ్నం పటాన్‌చెరు జేపీ కాలనీకి చెందిన మహేష్ ఆటోలో లింగంపల్లికి వచ్చింది. ఈ క్రమంలో తన హ్యాండ్ బ్యాగును ఆటోలోనే మరచి వెళ్ళిపోయింది. అయితే మహేష్ భోజనం కోసం నేరుగా పటాన్‌చెరు వచ్చినప్పుడు.. ఆ బ్యాగును గుర్తించాడు. వెంటనే పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఐ లాలూ నాయక్, క్రైమ్ సీఐ శ్రీనివాస్‌రెడ్డిలకు ఆ బ్యాగును అప్పజెప్పాడు. దాంతో బాధిత మహిళ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి.. రెండు తులాల బంగారం, పోస్ట్ ఆఫీస్ బుక్కు, పాన్ కార్డు, బ్యాంకు అకౌంటు తదితర వాటితో ఉన్న హ్యాండ్ బ్యాగును ఆమెకు అందజేశారు. మరిచిపోయిన హ్యాండ్ బ్యాగును నిజాయితీగా అప్పజెప్పిన ఆటో డ్రైవర్ మహేష్‌ను ఈ సందర్భంగా సీఐలు అభినందించారు.

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కేసు డిస్మిస్

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పై ఇటీవల సుప్రీంకోర్టులో వేసిన కేసును ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఈ మేరకు జడ్జీలు జస్టిస్ సుందరేష్, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ద్విసభ్య బెంచ్ కేసును తోసిపుచ్చుతూ తీర్పు ఇచ్చింది.

బీజేపీతోనే మెదక్ అభివృద్ధి

నవతెలంగాణ-మెదక్

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రాజకీయ లబ్దికోసమే మాత్రమే ఎన్నికల్లో పోటీచేస్తున్నారు తప్ప మెదక్ అభివృద్ధి కోసం కాదని, బీజేపితోనే మెదక్ అభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒక్క గూటి పక్షులన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి మంత్రి పదవి కోసం పోటీచేస్తుందన్నారు. కేసీఆర్ మోసాలు, పద్మ అరాచకాలు, మైనంపల్లి హామీలను గ్రామాల వారీగా ఎండగడుతున్నట్లు తెలిపారు. మెదక్ ఖిల్లా పై కషాయం జెండా ఎగుర వేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మెదక్ పట్టణంలోని మాయ గార్డెన్‌లో జరిగే ఆత్మీయ సమ్మేళనంకు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, అల్లం మధు, తో పాటు తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రగాయాలు

నవతెలంగాణ-కొల్చారం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన కొల్చారం మండలం కిష్టాపూర్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఆకస్మత్తుగా ఢీకొనడంతో ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. ఈ ఘటనలో మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన గాండ్ల వెంకటేశం, నాయిని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన దుబ్బగల్ల కృష్ణలకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. వీరిలో ఒకరిని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి, మరొకరిని మెదక్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వెంకటేశం పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పూర్తి సమాచారం కోసం ఎస్సై మహ్మద్ గౌస్ ను వివరణ కోరగా రోడ్డు ప్రమాదం జరిగింది వాస్తవమేనని ఘటనకు సంబంధించి ఎలాంటి పిర్యాదు అందలేదని అందుకోసం ఎలాంటి విచారణ చేపట్టలేదన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని భీమ్లా తాండకు చెందిన సర్పంచ్ చెన్యా నాయక్‌తో పాటు గుండ్లపల్లి గ్రామానికి చెందిన పలువురు మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

నవతెలంగాణ హవేళిఘనపూర్

తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల ఫలితాలను కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మైనంపల్లి కుమారుడు మైనంపల్లి రోహిత్ రావు మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడంతో బూరుగుపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్, నలుగురు వార్డు సభ్యులు, 200 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే మైనంపల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాను సర్వనాశనం చేసి జిల్లాలో ఉన్న జిల్లా కార్యాలయాలను సిద్దిపేట జిల్లాకు తరలించిన ఘనత మంత్రి హరీష్ రావుకి దక్కుతుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని రెండు రాష్ట్రాల్లో నష్టం జరిగినా తెలంగాణ ఏర్పాటుకు కృషి చేసిన సోనియా గాంధీ తెలంగాణ దేవతగా అభివర్ణించారు. కెసిఆర్ ఎన్నికలు వచ్చే కొద్ది ప్రజలను గందరగోళానికి గురిచేసి సంక్షేమ పథకాల పేరు చెప్పి ఓట్లు రాబట్టుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆఫీస్ ఉద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కిషన్ గౌడ్ పాండరి గౌడ్, గంగ నరేందర్, జీవన్ రావు, కొత్తపల్లి శంకర్, నోముల శ్రీకాంత్, స్వామి నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు రాజిరెడ్డి, రాజేందర్ రెడ్డి, సర్దన సుభాష్, బూరుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంజుల, సిద్ధా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రాములు, రాజు, సాయిబాబా, బాల్రాజ్, స్కూల్ కమిటీ చైర్మన్ తలారి యాదగిరి ,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని ఎమ్మెల్యే

నవతెలంగాణ- నిజాంపేట

మండల ప్రజల సమస్యలు పరిష్కరించని ఎమ్మెల్యే పద్మాదేవెందర్ రెడ్డి గ్రామాల్లో ప్రచారం చేయరాదని నిజాంపేట మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కార్యాలయంలో మంగళవారం పంజా విజయ్ కుమార్ విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ మండల పరిదిలోని నస్కల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో తిరుగుతున్న క్రమంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోతున్న బాదితురాలు తీగల హేమలత, తమ సమస్యలు తెలుపుదామని వస్తే సాటి మహిళ అని చూడకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళను తోసివేయడం మహిళాకు చేతికి గాయం కావడం మహిళ అని చూడకుండా బిఆర్ఎస్ నాయకులు గుండాల ప్రవర్తించడం దారుణమన్నారు. సమస్యలు పరిష్కరించని ఎమ్మెల్యే గ్రామాల్లో తిరగడం ఎందకని ఆయన ఎద్దేవా చేశారు. మండల సర్వ సభ సమావేశాలకు సమస్యల పరిష్కరం కోరకు ఏనాడు సభకు హజరుకాని ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో ప్రజల సమస్యలు నేరవేరుస్తానన్ని అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ పార్టీ భౌతిక దాడులకు పాల్పడితే బీజేపీ పార్టీ తరపున హెచ్చరిస్తుమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, అదికార ప్రతినిది శ్రీనివాస్, తీగల శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, పోలు శ్రీనివాస్, జాల పోచయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

కార్యకర్తలకు చెప్పకుండా పార్టీ ఎలా మారుతావు

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

హవేలి ఘనపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న కార్యకర్తలను పట్టించుకోకుండా ఓ జిల్లా అధ్యక్షుడిగా ఉండి కార్యకర్తలకు చెప్పకుండా టిఆర్ఎస్ పార్టీలోకి ఎలా మారుతావని టిఆర్ఎస్ పార్టీ తరపున ప్రచారానికి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం నిలదీశారు. అధికార పార్టీకి ఎంతకు అమ్ముడి పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వకపోవడంతో తిరుపతి రెడ్డి ఇటీవలే అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తిరుపతి రెడ్డీ పార్టీ మారి బీఆర్ఎస్ తరఫున ప్రచారం కోసం రావడంపై స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహించారు. వారికి నచ్చ ప్రయత్నం చేసిన వారు వినిపించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళడం సరైంది కాదని, ఒక వేళ వెళ్ళేముందు తమను ఎందుకు అడగలేదని అన్నారు.

నవతెలంగాణ



ప్రజల్లోకి ఆరు గ్యారెంటీ పథకాలు

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పెద్దలోడి, చిలపల్లి, కళ్లపల్లి బేలూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఇంటింటికీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర రాజనర్సింహకు మద్దతుగా ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు పిల్లోడి సతీష్ కుమార్, గోపులారం ఎంపీటీసీ పాండు, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, రహీం, నగేష్, మనోహర్, సీనియర్ నాయకులు నరసింహ గౌడ్, పద్మ దుర్గయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్ యాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రములో మంగళవారం బీజేవైఎం మండల అధ్యక్షులు గుర్రం శ్రీధర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమ నుంచి నేటి వరకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ అనుక్షణం ప్రజా క్షేత్రంలో ఉండే నాయకుడు ఈటెల రాజేందర్ అని అన్నారు. ఎన్నికల వేళ అధికార పార్టీ చేసే జిమ్మిక్కులు నమ్మి మోసపోకూడదు అని తెలిపారు. ఈటెల గెలుపుతో గడీల పాలన చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈటెల యాత్ర ను విజయవంతం చేయాలని అన్నారు.

ఎమ్మెల్యే రఘునందన్ రావు పై తప్పుడు ప్రచారం మానుకోవాలి



నవతెలంగాణ-రాయపోల్.

మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం దాడిని బీజేపీ పార్టీ ఖండిస్తుందని ఇలాంటి చర్యలు పాల్పడిన వ్యక్తిని చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని బీజేపీ మండల అధ్యక్షులు మాదాసు వెంకట్ గౌడ్, ఎన్నికల ప్రచార కార్యదర్శి బాగన్నగారి రవీందర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి ఘటనకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీజేపి కార్యకర్తలు పార్టీ సిద్ధాంతం కోసం కట్టుబడి పని చేస్తారని, డబ్బుల కోసం కాదన్నారు. ఎవరైనా సరే నిందితున్ని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి, బీజేపి నాయకులు మన్నే ఆంజనేయులు, తలారి నర్సింలు, వెంకట్ గౌడ్, కృష్ణ, స్వామి, భాస్కర్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ స్వామి, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని నర్సన్నపేట గ్రామానికి చెందిన నీర్గంటి యశోద సోమవారం రాత్రి మృతిచెందింది. మంగళవారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పిటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, ఊడేం రాం రెడ్డి, భాదిత కుటుంబానికి పరామర్శించి, రూ.27 వేల ఆర్థికసాయం అందజేశారు.

ఘనంగ ఇందిరా గాంధీ వర్ధంతి

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో మాజీ ప్రధాని ఇందిర గాంధీ వర్ధంతి దినోత్సవం కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిర గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాలు వేసి నివాలర్పించారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుట్రలు, కుతంత్రాలకు భయపడేది లేదు



నవతెలంగాణ-తొగుట

ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బీఆర్ఎస్ శ్రేణులు భయపడేది లేదని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి హెచ్చరించారు. మంగళవారం మెదక్ ఎంపీ,దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి పై హత్యాయత్న దుస్సంఘటనకు నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో తొగుటలో నల్ల జెండాలతో నిరసన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువ చ్చిన మహాత్మాగాంధీ బాటలో నహింసా పోరాటంలో తెలంగాణ సాధించుకున్న చరిత్ర సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ ప్రజా రంజక పాలనను చూసి ఓర్వలేక, ప్రతిపక్ష పార్టీలు అధికారం కోసం తెలంగాణలో హింసాయుత వాతావరణాన్ని ప్రేరేపిస్తు న్నారన్నారు. గ్రామ గ్రామాన ప్రభాకర్ రెడ్డికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు అంతమొందించడానికి పన్నాగం పన్నారన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి ఎమ్మెల్యేగా గెలిచిన రఘునందన్ రావు గుండాయిజం, రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తు న్నారన్నారని ఆరోపించారు. మంత్రి తన్నీరు హరీశ్ రావు దుబ్బాక నియోజకవర్గ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారన్నారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు రౌడీ రాజకీయాలకు నవంబర్ 30 నాడు తెరపడనుందని మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొము రయ్య పేర్కొన్నారు. డబ్బు సంచులతో నాయకులను కొంటున్న రఘునందన్ రావు ప్రజల ప్రేమ ను కొనలేడన్నారు. ఎంపీ మీద హత్యాయత్నం చేయడం ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. తొగుట మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలు నిర్వహించి, బంద్ పాటించారు. క్షేమంగా తిరిగి రావాలని సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర వర్మ, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు సిరిని గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, రైతు బంధు మండల అధ్యక్షులు భోధనం కనకయ్య, కోఆప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, ఎంపీటీసీలు వెల్బుల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ ఐక్యతా దినోత్సాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలో దేశంలో అనేక సంస్థానాలు ఉండేవని అవి వేటికి అవే స్వతంత్ర్యంగా ఉంటూ దేశంలో విలీనానికి ఒప్పు కోనప్పుడు ఆనాటి ఉప ప్రధాని,హెూమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లబ్బాయి పటేల్ నేతృత్వంలో అనేక సంస్థానాలను దేశంలో విలీనం చేసి ఐక్యతను కాపాడరని అందుకే ఆయన జన్మదిన దినం అక్టోబర్31ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపకుంటామని తెలిపారు. దేశంలో విభిన్న జాతులు, సంస్కృతులు, భాషలు ఉన్నప్పటికీ అందరిని కలిపి ఒకే దేశం, ఒకే జాతీయత అనే భావం కలిగించడంలో వల్లబ్బాయి పటేల్ చేసిన కృషి భారత జాతి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి.మధు, సీనియర్ అధ్యాపకులు ఎల్.పరుశ రాములు, బి.విద్యాసాగర్, జి.రవి, ఎన్.శ్యామ్ సుందర్, ఇ.కవిత, కె.స్వప్న, పద్మలత, చంద్ర మోహన్, అనూష, సంపత్ కుమార్, రేవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీపై దాడికి నిరసనగా రాయపోల్ బంద్

నవతెలంగాణ-రాయపోల్



దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పై హత్యాయత్నాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు దుబ్బాక నియోజకవర్గం బందుకు పిలుపునిచ్చారు. మంగళవారం రాయపోల్ మండల పరిధిలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. పాఠశాలలు, దుకాణాలు, వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మూసేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండలంలో ర్యాలీలు ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపట్టి హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై కత్తితో దాడి ప్రతిపక్షాల కుట్రలో భాగమేనన్నారు. ఇప్పుడు అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి దుబ్బాకలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. దుబ్బాకలో ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. ప్రజలు తమ వైపే ఉంటూ, స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి యాదగిరి,మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, గ్రామ సర్పంచ్ మౌనిక, వడ్డేపల్లి ఎంపీటీసీ ప్రభాకర్, మాజీ ఎంపిటిసి రాజు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఇప్ప దయాకర్, వడ్డేపల్లి రాజేశ్వర్ రెడ్డి, సంతోష్, కొత్తపల్లి యాదగిరి, ప్రశాంత్, ప్రవీణ్, మంజూరు, సతీష్, ప్రకాష్, సందీప్, నవీన్, బచ్చు శివకుమార్, ఏయంసి డైరెక్టర్ గుమ్మడి లింగం, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సత్తయ్య భాను, సాకలి సత్తయ్య, స్వామి, మధు తదితరులు పాల్గొన్నారు.

సతీష్ అన్నకు లక్ష మెజారిటీ పక్కా

నవతెలంగాణ-అక్కన్నపేట



హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు లక్ష మెజారిటీ పక్కా వస్తుందని అక్కన్నపేట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొమ్మగాని రాజేశం అన్నారు. మంగళవారం అక్కన్నపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ అక్కన్నపేట మండల సర్పంచులం అంతా కలిసి ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను గెలిపించుకొని తీరుతామని తెలిపారు. ఈసారి పక్కా లక్ష మెజార్టీతో సతీషన్నను గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రతి ఇంటికి చేరాయని ఆ పథకాలే మళ్లీ గెలిపిస్తాయని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం విష ప్రచారాలు మానుకోవా లన్నారు. కార్యక్రమంలో 32 గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

హరీశ్ రావు సమావేశాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-తొగుట



దుబ్బాకలో బుధవారం మధ్యాహ్నం తిరుమల ఫంక్షన్ హాల్లో జరిగే నియోజకవర్గ స్థాయి భూత్ కమిటీ కార్యక్రమంలో గౌరవ ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి తన్నీరు హరీశ్ రావు పాల్గొనను న్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గారి మీద హత్యాయత్నం జరిగిన సందర్భంగా పార్టీ శ్రేణులకు మంత్రి దిశానిర్దేశం చేయనున్నారుని అన్నారు. కావున ఈ కార్యక్రమానికి ప్రజాప్ర తినిధులు, నామినేటెడ్ ప్రతినిధులు, గ్రామ పార్టీ, యూత్, బూత్, విద్యార్థి, సోషల్ మీడియా ప్రతినిధులు,100 ఓట్ల ఇంచార్జిలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



హనుమాన్ దేవాలయంలో ముడుపు కట్టిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని అంగడిపేట్ హనుమాన్ దేవాలయంలో మంగళవారం కొండపోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్, సీనియర్ నాయకులు నంగునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో హనుమాన్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో ముడుపు కట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గజ్వేల్ నుంచి లక్షకు పైగా మెజారిటీతో విజయం సాధించాలని, ముచ్చటగా మూడోసారి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ముడుపు కట్టడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత హనుమాన్ దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూటా ఒక్క కొబ్బరికాయలు కొట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.



కవ్వంపల్లిని పార్టీలకతీతంగా గెలిపించుకోవాలి

నవతెలంగాణ-బెజ్జంకి

సాయం కావాలని వచ్చిన వారందరికి వైద్య సేవలందించి, ఎటువంటి మచ్చలేని నాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణను పార్టీలకతీతంగా గెలుపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు రంగోని రాజు ప్రజలను విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల వివరాలను రంగోని రాజు గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈ ఎన్నికల్లో కవ్వంపల్లిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను విజ్ఞప్తి చేశాడు. గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దాడులకు పాల్పడడం హేయమైన చర్య

ఓటమి భయంతోనె ఎంపీపై దాడి

నవతెలంగాణ-కోహెడ

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటమి భయంతోనె కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దాడులకు పాల్పడుతున్నాయన్నారు. అన్ని రంగాలలో తెలంగాణ అన్యాయానికి గురైందని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనె తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు. కాలక్షేపం చేస్తూ కాలం వెల్లదీస్తున్న కొన్ని పార్టీలు తమ పార్టీలో భారీ చేరికలని తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ ఛైర్మన్ పెర్యాల దెవేందర్‌రావు, మండల కన్వీనర్, వైస్‌ఎంపీపీ తడకల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




నేడు సిరిసిల్ల సింహగర్జన సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నంగురునూరు

నేడు సిరిసిల్ల సింహగర్జన సభను విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ నంగనూరు మండలం అద్యక్షులు కాతా మహేష్ పిలుపు నిచ్చారు. బహుజన్ సమాజ్ పార్టీ నంగునూరు మండలం కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కాతా మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు పంగబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్లలో జరిగే సిరిసిల్ల సింహగర్జన సభను విజయవంతం చేయాలని నంగునూరు మండలం నుంచి అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నీలా రాకేష్ ముంద్రాయి లింగం, భాను, బాబు, శివరాజు, చందు, రాజు, భరత్, సాయి, వర్దన్ సాయి, శ్యామ్, రాము, వంశీ, అఖిల్, భాను, రాజు, స్థానిక బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

దేశ రాజధానికి రాయపోల్ మట్టి

నవతెలంగాణ-రాయపోల్



ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం ముగింపులో బాగంగా దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో దేశంలోని నలుమూలల నుంచి 7500 కలశంలో మట్టిని మోసుకెళ్లే 'అమృత్ కలశ యాత్ర' దేశ రాజధాని ఢిల్లీకి చేరుకుందని నెహ్రూ యువ కేంద్ర మాజీ కోఆర్డినేటర్ సంఘం నరేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ కలశ యాత్ర ప్రయాణం దేశంలోని వివిధ ప్రాంతాల నుండి మొక్కలు కూడా తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. జాతీయ యుద్ధ స్మారకం సమీపంలో 7500 కలశాలలో వచ్చే మట్టి, మొక్కలతో 'అమృత వాటిక' నిర్మించనున్నారు. గత రెండు రోజుల క్రితం ఢిల్లీకి ప్రయాణమై వెళ్లి దేశ రాజధానిలో రాష్ట్రపతి భవన్ లో జరిగినటువంటి సమావేశాల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై ఇచ్చిన తేనేటి విందులో పాల్గొనడం జరిగిందన్నారు. అనంతరం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సమావేశంలో సైతం పాలుపంచుకొని రాయపోల్ మట్టిని దేశ రాజధానికి సమర్పించడం హర్షించదగ్గ విషయమని దేశ పౌరుడిగా గర్వకారణంగా ఉందని తెలిపారు.

సిద్దిపేటలో మనకు ఏపార్టీతో పోటీ లేదు

మనకు మనకే పోటీ

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేటలో మనకు ఏపార్టీతో పోటీ లేదని, మనకు మనకే పోటీ అని మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం స్థాయి కార్యకర్తల సమావేశం మంగళవారం పట్టణంలో జరగగా మంత్రి పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట ప్రజల గౌరవాన్ని నిలబెడుదామని, ప్రజలు కోరే అభివృద్ధి చేసుకున్నాం, ప్రేమతో ప్రజలను ఓటు అడగండి అని కార్యకర్తలకు సూచించారు. మేనిఫెస్టోను వివరించండి, మన అభివృద్ధి చెప్పండని అన్నారు. అభివృద్ధిని ఓర్వలేని ప్రతి పక్షాలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఎక్కువ శాతం ఓట్లు తెచ్చుకున్న మండలంకు బహుమతి ఇస్తా అని అన్నారు. సిద్దిపేట అభివృద్ధిని చూసి నేర్చుకునేలా చేసినమన్నారు. మనది కుటుంబ అనుబంధం అని అన్నారు. ఎంపీ ప్రభాకరన్నకు అండగా ఉందామని, దుబ్బాక గెలుపు బాధ్యత మన పై ఉందని అన్నారు. ఎవరికి ఆపద వచ్చినా కలిసి ఉన్నామన్నారు. కేసీఆర్ పాలనలో సంక్షేమ ఫలాలు అందని ఇల్లే లేదని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను ప్రజలకు గుర్తు చేయాలని, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, నిరంతర కరెంటు, సాగునీరు, తాగునీరు ఇవన్నీ ప్రతి ఇంటికి గుర్తు చేయాలన్నారు. కోటి కుటుంబాలకు ధీమా అందబోతున్నదని, అసైండ్ ల్యాండ్స్‌కి పూర్తి హక్కులు ఇవ్వబోతున్నమన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ.15 లక్షల చికిత్స ఉచితంగా అందించబోతున్నామని తెలిపారు. సౌభాగ్య లక్ష్మి ద్వారా మహిళలకు 3 వేలు అందించబోతున్నట్లు తెలిపారు. మీరు నేను వేరు కాదని, మీ గౌరవం పెరిగితే, నా గౌరవం పెరిగినట్టే అని అన్నారు. సిద్దిపేట అంటే ఎంతో పేరు ఉందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ, వివిధ మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

యోగా విద్యతో సంపూర్ణ వికాసం

నవతెలంగాణ-సిద్దిపేట



విద్యార్థి దశలోని యోగవిద్యను అభ్యసించడం వల్ల సంపూర్ణ వికాసం ఉంటుందని సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో విజేతలకు మంగళవారం సాయంత్రం టీటీసీ భవన్ లో జరిగిన ప్రత్యేక ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం లక్ష్యంగా యోగ విద్య దేశమంతా పురోగమిస్తుందని తెలిపారు. ప్రభుత్వం మంచి విద్యతోపాటు విద్యార్థులకు చక్కటి ఆరోగ్యం అందించడానికి యోగ విద్యను, పోషకాహారాన్ని అందిస్తుందని అన్నారు. విజేతలకు బంగారు, వెండి, కాంస్య మెడల్స్‌ను ఆయన బహూకరించారు.

సిద్దిపేట జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి యోగ పోటీల్లో మంగళవారం జరిగిన ఆర్టిస్టిక్ విభాగంలో అండర్ 14 బాలుర విభాగంలో గోల్డ్ మెడల్ యోగేశ్వర్ (మహబూబ్ నగర్), సిల్వర్ మెడల్ జస్వంత్ (కరీంనగర్), కాంస్య మెడల్ రోషన్ చంద్ర (మెదక్)లు సాధించారు.17 సంవత్సరాల బాలుర విభాగంలో గోల్డ్ మెడల్ అభినవ నేత (వరంగల్) , సిల్వర్ మెడల్ వరుణ్ తేజ్ (మహబూబ్ నగర్), కాంస్య మెడల్ కృష్ణ (మెదక్) సాధించారు. అండర్ 14 బాలికల విభాగంలో గోల్డ్ మెడల్ తేజస్వి రెడ్డి (రంగారెడ్డి), సిల్వర్ మెడల్ సరీష్మ (వరంగల్), కాంస్య మెడల్ సోనా (నిజామాబాద్)లు సాధించారు. అండర్ 17 బాలికల విభాగంలో గోల్డ్ మెడల్ లక్ష్మీప్రసన్న (వరంగల్), సిల్వర్ మెడల్ నందిని (నిజామాబాద్), కాంస్య మెడల్ వెన్నెల (మెదక్)లు సాధించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పన్యాల రామేశ్వర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తోట అశోక్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, కార్యనిర్వాహకులు సతీష్, అశోక్, ఉప్పలయ్య వెంకట స్వామి భాస్కర్ రెడ్డి, శుభకర్ రెడ్డి, సుజాత, సువర్ణ లతా, మాలతి, రజిత, శ్రీనివాసులు, వెంకట నరసయ్య, అశోక్, రామ్ నర్సయ్య, నవీన్, మురళి, బాబు, రాజ మోహన్ గౌడ్, రఫత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తలకు ఒక న్యాయం.. సామాన్యులకు ఒక న్యాయమా

నవతెలంగాణ-రాయపోల్



ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం చేసింది బీజేపీ కార్యకర్త అంటూ సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారి పై ఎందుకు చట్టరిత్య చర్యలు తీసుకోవడం లేదని పోలీసులను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు బీజేపీ కార్యకర్తలు మహిళలను సోషల్ మీడియాలో కించపరిస్తే ఎందుకు బాధ్యత వహించలేదని దళిత బహుజన, మైనారిటీ, సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో దళిత బహుజన, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు రాంపల్లి సతీష్,తుడుం ప్రశాంత్, మహమ్మద్ రఫీ, చాకలి స్వామి మాట్లాడుతూ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం చేసిన రాజు బీజేపీ కార్యకర్త అంటూ అతని ఫోటోను సోషల్ మీడియాలో బీఆర్ఎస్ వాళ్ళు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సంఘటన జరిగిన నాలుగు గంటలలోనే స్పందించిన ఎమ్మెల్యే రఘునందన్ రావు సిద్దిపేట పోలీస్ కమిషనర్ అసత్య ప్రచారాలు చేసే వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని బీఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నారని ప్రశ్నించారు. బీజేపీ పార్టీ సిద్ధాంతం అంటేనే భారతమాతను గౌరవిస్తూ మహిళలను గౌరవిస్తామని, దేశం కోసం ధర్మం కోసం అంటూ గొప్పలు చెప్పుకనే మీరు మైనారిటీ మహిళలను కించపరిస్తే ఎమ్మెల్యే కానీ, బీజేపి నాయకులు కానీ ఎందుకు స్పందించలేదన్నారు. మహిళల పట్ల మీకు మీ పార్టీకి ఉండే గౌరవం ఇదేనా అని నిలదీశారు. కార్యక్రమంలో దళిత బహుజన మైనార్టీ సంఘాల నాయకులు విష్ణు, మాసాన్‌పల్లి రాజు, అజయ్, శివకుమార్, భాను ప్రసాద్,రాజు, ఇషాక్, నవీన్, నాగరాజు, శ్రీకాంత్, సాయి కమార్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓంకార్ రాధ కృష్ణ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశభక్తి ని కొనియాడుతూ. విద్యార్థులు పటేల్ ఆశయాలు అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులచే జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు ఓం కార్ రాధకృష్ణ, రామకృష్ణ రెడ్డి, నవీన, వివిలు, కృష్ణ, లావణ్య, విద్యార్థులు, తదితరులున్నారు.



ఘనంగా ఇందిరాగాంధీ 39వ వర్ధంతి

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలో ఇందిరా గాంధీ 39వ వర్ధంతిని అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ భారతదేశ ఉక్కు మహిళ, దేశ ఏకైక మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అన్నారు.16 సంవత్సరాలు ప్రధానమంత్రిగా వ్యవహరించారన్నారు. పేద, బలహీన వర్గాల ప్రజలకు భూములు, ఇల్లులు పంపిణీ చేసిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాల అధ్యక్షులు, బీసీ సెల్ అధ్యక్షులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాముని బండ ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని రాముని బండ ఆలయంలో మంగళవారం నాడు బిఆరెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోగ్యం తొందరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఆయన ఆరోగ్యవంతులుగా అయ్యి వచ్చే ఎన్నికల్లో బారి మెజారిటీతో గెలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ బాలేశం గౌడ్, జడ్పీటిసి సుధాకర్ రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు నరేష్, ఆత్మ కమిటీ ఛైర్మన్ రంగారెడ్డి, కో ఆప్షన్ ఎక్బల్, ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గజ్వేల్ మార్కెట్ వైస్ ఛైర్మన్ ఉపేందర్ రెడ్డి, కొండపోచమ్మ దేవాలయం ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు చంద్రశేఖర్ గుప్తా, కుమార్, యాదవ రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింలు, స్థానిక అధ్యక్షులు నాచారం దేవాలయం డైరెక్టర్ నాగరాజు, మాజీ సర్పంచ్ కర్ణాకర్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలు

నవతెలంగాణ-బెజ్జంకి

ఈ నెల 10 తేదీ వరకు మండలంలోని అయా గ్రామాల్లో గొర్రెలు, మేకలకు పీపీఆర్(పారుడు వ్యాధి నివారణ)టీకాలు పంపిణీ చేయనున్నట్టు మండల పశు వైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలను జిల్లా వైద్యాధికారి ఎస్పీ రెడ్డి ప్రారంభించారు. పశు వైద్య సిబ్బంది వేణు గోపాల్, రాజు పాల్గొన్నారు.